ఉత్తమ సేవకు 'ప్రశంస' 3లో

మేము సైతం... 'స్వచ్ఛభారత్' కోసం...

ప్రభుత్వం నియంతృత్వ ధోరణి వీడాలి 16లో

ఈనాడు
సిద్దిపేట
బుధవారం 16 ఆగస్టు 2017 16 పేజీలు

(సిద్దిపేట)

మువ్వన్నెల జెండా మురిసేలా.. కొత్త జిల్లాలో ప్రగతితో కూడిన పాలన అందుతోందని.. బంగారు తెలంగాణ సాధనే ధ్యేయంగా ముందుకెళుతున్నట్లు రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి ప్రసంగించారు. స్వాతంత్ర్యోద్యమమే స్ఫూర్తిగా సాగిన తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన పురిటిగడ్డ సిద్దిపేట జిల్లా అన్ని రంగాల్లో పరుగులు పెడుతూ పాలనకు నిలువుటద్దంగా నిలుస్తుందన్నారు. వినూత్నం.. సంస్కరణల పథమే ప్రభుత్వ పనితీరుకు గీటురాయిగా మారుతుందని చెప్పారు. బలమైన ఆకాంక్షతో హరితహారం, మిషన్‌కాకతీయ, భగీరథ, రెండు పడక గదుల ఇళ్లు.. ఇలా అన్నింటా సుస్థిర అభివృద్ధి సాధిస్తున్నామన్నారు. పథకాలను సమర్థమంతంగా అమలు చేస్తుండటంతో ప్రజల ఆశీస్సులు అందుతున్నాయని తెలిపారు. జిల్లా కీర్తి భవితకు దీప్తిగా మారనుందన్నారు. మంత్రి ప్రసంగ సారం ఇలా...



వేడుకల్లో విద్యార్థుల నృత్య ప్రదర్శన

అభివృద్ధిలో నవశకం



- ముమ్మరంగా జలాశయాల నిర్మాణ పనులు
- వైద్యరంగంలో సమూల మార్పులు
- రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా మారుస్తాం
- పంద్రాగస్టు వేడుకల్లో మంత్రి హరీశ్‌రావు

ముచ్చటగా మూడేళ్లకు పైబడిన పాలనలో ప్రజల భాగస్వామ్యంతోనే జిల్లాలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్ని విజయవంతంగా అమలు చేస్తున్నాం. అనతికాలంలోనే జిల్లాను ఆదర్శబాట పట్టించాం. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న సిద్దిపేట జిల్లా రాష్ట్రానికే తలమానికంగా మారుతుండటం శుభపరిణామం. ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు కృషి చేస్తున్నాం. బడుగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ.. వారి జీవనంలో మార్పు ఆహ్వానిస్తున్నాం. మిషన్ కాకతీయ, హరితహారం పథకాలను జనాలు ఆదరిస్తున్నారు. అందుకే ఈ ఏడాది మూడో విడత హరితహారంలో 74 లక్షల మొక్కలు నాటాం. కరవును శాశ్వతంగా పారదోలే ప్రయత్నంలో విజయవంతంగా అడుగులేస్తున్నాం. చెరువుల పనరుద్ధరణ దిశగా రెండు విడతల్లో చెరువుల నుంచి 34.03 లక్షల క్యూబిక్ మీటర్ల పూడిక తీశాం. మూడో విడతలోనూ రూ.130.80కోట్లతో 339 చెరువుల పునరుద్ధరణకు

...మిగతా 7లో

త్వరలోనే గోదారమ్మ...

సాగునీటి రంగంలో జిల్లాను సస్యశ్యామలంగా మార్చే మహాక్రతువుతో ముందుకు సాగుతున్నాం. ప్రతిష్టాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా గోదావరి నీటిని బీళ్లుగా మారిన పొలాలకు అతి త్వరలోనే పారించబోతున్నాం. జిల్లాలోని అనంతగిరి, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ జలాశయ నిర్మాణ పనుల్ని ముమ్మరంగా చేపడ్తున్నాం. మధ్య మానేరు నుంచి సొరంగం పనుల్లో 30కి.మీ పూర్తి చేశామని మరో 2.42కి.మీలను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేస్తాం. అనంతగిరి, రంగనాయకసాగర్ కాలువల పనులు వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. భూసేకరణలో రైతుల సహకారం మరువలేనిది. ఈక్రమంలో అనంతగిరి జలాశయానికి 99శాతం, రంగనాయకసాగర్‌కు 98శాతం, మల్లన్నసాగర్‌కు 80శాతం, కొండపోచమ్మసాగర్‌కు 85శాతం భూమిని సేకరించాం.

పనితీరుకు గుర్తింపు.!





ముఖ్యమంత్రి కేసీఆర్ నుంచి పురస్కారం అందుకుంటున్న జిల్లా పంచాయతీ అధికారి సురేశ్‌బాబు, జిల్లా అటవీశాఖ అధికారి శ్రీధర్‌రావు

(సిద్దిపేట)

రాజధానిలో స్వాతంత్ర్య దినోత్సవ వేదికగా జిల్లాకు చెందిన ఇద్దరు అధికారులు ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి పురస్కారాలను అందుకున్నారు. పనితీరులో చూపిన ప్రతిభకు గుర్తింపుగా సిద్దిపేట జిల్లాకు ఖ్యాతి తెచ్చిపెట్టారు. మంగళవారం హైదరాబాద్‌లోని

జిల్లా రెండు పురస్కారాలు

గోల్కొండ వద్ద నిర్వహించిన వేడుకలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి సురేశ్‌బాబు, జిల్లా అటవీశాఖ అధికారి శ్రీధర్‌రావు ఈ అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. రాష్ట్రస్థాయిలో గ్రూప్-1 అధికారుల విభాగంలో ఎంపికైన సురేశ్‌బాబు కాంస్య పతకంతో పాటు రూ.3లక్షల నగదు పారితోషికాన్ని అందుకున్నారు. పురస్కారంతో బాధ్యత పెరిగిందని.. గ్రామాల ప్రగతికి తోడ్పాటునిచ్చేలా కొత్త ఉత్సాహంతో పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో హరితమిత్రలో భాగంగా శ్రీధర్‌రావు.. ప్రశంసాపత్రంతోపాటు రూ.లక్ష నగదు పారితోషకాన్ని అందుకున్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందని, మరింత మెరుగైన పనితీరుతో తమ శాఖపరంగా మంచి పురోగతి సాధిస్తామంటూ ఆయన ధీమా వ్యక్తం చేశారు.



ఆట భవితకు బాట

- నిత్య శిక్షణ దిశగా సన్నద్ధం
- ౯౦ రోజుల పాటు నిర్వహణ

(సిద్దిపేట)

ఉత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దాలనే సంకల్పం దిశగా జిల్లాలో అడుగులు పడుతున్నాయి. నవపథంతో క్రీడల నిర్వహణకు అవసరమైన ప్రణాళికను అధికారులు రూపొందించారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని మైదానంలో సకల వసతులు కల్పించడంతోపాటు 90 రోజులపాటు వివిధ రకాల ఆటలకు ప్రాధాన్యమిచ్చేలా జిల్లా క్రీడాప్రాధికారిత సంస్థ ఆధ్వర్యంలో కార్యాచరణ చేపట్టారు. ఇందుకు ప్రభుత్వ బడుల్లో పనిచేస్తున్న వ్యాయామోపాధ్యాయులు, గతంలో క్రీడల్లో రాణించిన యువత సహకారం తీసుకుంటున్నారు. దీనివల్ల వివిధ ఆటల్లో రాణిస్తున్న సుమారు 3 వేల మంది ప్రతిభ పదునెక్కనుంది. పైగా నిధుల జాడ లేకపోవడం, ఇటీవల జిల్లాలో నిర్వహించిన వేసవి శిబిరాలకు అరకొర నిధుల్ని అందించడంలాంటి చర్యలతో టోర్నీల నిర్వహణ సంబంధిత అధికారులు, వ్యాయామోపాధ్యాయులకు కత్తిమీద సాములాగే మారింది. ఈ తరుణంలో జిల్లా కేంద్రంలో

...మిగతా 7లో

తండా రహదారులకు మహర్దశ

- రూ.63.22 కోట్ల నిధులు మంజూరు
- నర్సాపూర్‌నకు ప్రత్యేకం

న్యూస్‌టుడే, నర్సాపూర్

జిల్లాలో అత్యధిక గిరిజన జనాభా కలిగిన నర్సాపూర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల తండాల రోడ్లన్నీ కూడా ఇక తారుగా రూపాంతరం చెందనున్నాయి. స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్రంలోనే అత్యధిక నిధులను ఇక్కడి తండాలకు సీఎం కేసీఆర్ కేటాయించడం విశేషం. నియోజకవర్గంలోని 202 తండాలకు మొత్తం రూ.63.22 కోట్లు మంజూరయ్యాయి. స్థానిక గిరిజనుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఇందుకు సంబంధించిన పనుల ప్రారంభానికి ముందు నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లో ప్రత్యేకంగా పైలాన్ ప్రారంభించడానికి ఎమ్మెల్యే యత్నిస్తున్నారు.

అంతర్గత రోడ్లు అధ్వానమై సరైన మురుగు కాలువలు లేక పారిశుద్ధ్య సమస్యలతో సతమతమవుతున్న తండాలకు నిధుల కేటాయింపు వరంగా మారాయి. జిల్లాలో అత్యధిక గిరిజన జనాభా కలిగిన నియోజకవర్గంలోని నర్సాపూర్, శివ్వంపేట, కౌడిపల్లి, హత్నూర, కొల్చారం, వెల్దుర్తి, చిలప్‌చెడ్ మండలాల్లోని తండాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. గ్రామాలకు దూరంగా విసిరేసినట్లుండే తండాలు అటవీ ప్రాంతాల్లో ఉండటం గమనార్హం.



పెద్దమ్మగూడెం తండా

రాకపోకలు సాగించలేని స్థితి..

నియోజకవర్గంలోని ఏ తండాను చూసినా ఏమున్నది గర్వకారణం అన్నట్లుగా తండాల రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. కంకర తేలడంతో పాటు గుంతలు ఏర్పడి, కయ్యలు ఏర్పడి ఉన్నాయి. వర్షం పడితే వరద నీరంతా తండాల్లోని ఇళ్ల మధ్యనే నిలిచిపోతుంది. ఒకింటి నుంచి మరో ఇంటికి వెళ్లలేని దుస్థితి నెలకొంటుంది. రాకపోకలు నిలిచిపోతుంటాయి. ఇరుకైన రోడ్లు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. చాలా తండాల్లో నేటికీ గిరిజనులు సీసీ దారులంటే ఎరుగరు. గత పాలకులు వీటిని పట్టించుకోకపోవడంతో ఈ దుస్థితి తలెత్తింది. దీంతో గిరిజనులు అభివృద్ధికి దూరంగా మగ్గుతున్నారు. ఈ క్రమంలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించేందుకు రూ.54 కోట్లు, పది తండాలకు తారురోడ్ల నిర్మానానికి రూ.9.22 కోట్లు కేటాయించారు. వీటితో పక్కాగా పనులు చేపడితే ఇన్నాళ్లు పడ్డ సమస్యలకు పరిష్కారం దొరికినట్లే.

సర్వే ఆధారంగా కేటాయింపు...

నియోజకవర్గంలోని అన్ని తండాల్లో సమస్యలపై నిర్వహించిన సర్వే ఆధారంగా నిధులు కేటాయించనున్నారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు సర్వే జరిపారు. ప్రతిపాదనలు రూపొందించి సిద్ధం చేశారు. అయితే ప్రస్తుతం తండాలలో మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ నల్లాలు బిగించే పనులు కొనసాగుతుండగా ఎక్కడ పడితే అక్కడ పైప్‌లైన్ల నిర్మాణానికి తవ్వకాలు జరుపుతున్నారు. రహదారులను కాలువలు తవ్వేస్తుండగా ప్రస్తుతం మంజూరైన ప్రత్యేక నిధుల పనులు ప్రారంభిస్తే విమర్శలకు లోనవుతామని పనులను ఆపారు. మిషన్ భగీరథ పనులు పూర్తయ్యాక వీటిని ప్రారంభించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అధికారులు తండాల్లో పర్యటించి సర్వే చేపట్టారు. ఎక్కడెక్కడ మురుగుకాలువలు, తారు, సీసీ రోడ్లు అవసరమో గుర్తించారు.



ఇక తండాల్లో ఇలాంటి మట్టిరోడ్లు కనిపించవు

పది దారులకు..

స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రత్యేకంగా చొరవ చూపిన మేరకు ఇటీవల నియోజకవర్గంలోని పది తండాలకు రూ.9.22కోట్ల నిధులు వచ్చాయి. తండాల రోడ్ల దుస్థితిని ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూరు చేశారు. నర్సాపూర్ మండలం కాగజ్‌మద్దూర్ నుంచి పెద్దమ్మగూడ తండా వరకు రూ.కోటి నిధులు కేటాయించారు. కౌడిపల్లి మండలం భుజిరంపేట-ధర్మాతండాకు రూ.1.56 కోట్లు, సోమక్కపేట-సోమ్లా తండా రోడ్డుకు రూ.90లక్షలు, శివ్వంపేట మండలం చండి నుంచి గోమారం జడ్పీ రోడ్డు వరకు రూ.2 కోట్లు, చెన్నాపూర్ తండారోడ్డుకు రూ.48లక్షలు, కొల్చారం మండలం అందుగులపల్లి నుంచి తండా వరకు రూ.90 లక్షలు, అంసాన్‌పల్లి తారురోడ్డుకు రూ.80లక్షలు, నర్సాపూర్ మండలం చిప్పల్‌తుర్తి నుంచి హత్నూర మండలం గోవింద్రాజ్‌పల్లి వరకు రూ.72లక్షలు కేటాయించారు.

త్వరలో పనులు ప్రారంభం..

– మదన్‌రెడ్డి, ఎమ్మెల్యే, నర్సాపూర్

తండాలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం సంతోషంగా ఉంది. సీఎంతో ఉన్న సంబంధాలతో వీటి సాధన సాధ్యమైంది. వీలైనంత త్వరలో పనులు ప్రారంభిస్తాం. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ఇక్కడి తండాలకు నిధులు కేటాయించిన సీఎంకు రుణపడి ఉంటాం. ప్రత్యేకంగా ఇందుకోసం పైలాన్ ఏర్పాటు చేసి మంత్రుల చేతుల మీదుగా ఆవిష్కరింపజేస్తాం.

గురుకుల సమస్యల పరిష్కారానికి కృషి



తునికి గురుకులంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

తునికి (కౌడిపల్లి): గురుకుల పాఠశాలలోని సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పేర్కొన్నారు. కౌడిపల్లి మండలం తునికి గురుకులంలో మంగళవారం బీవీఆర్ఐటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. దీనికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు ఆత్మస్థైర్యంలో ముందుకు సాగాలని సూచించారు. అన్ని విద్యాసంస్థలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. శ్రద్ధతో చదివి ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎంపీపీలు పద్మ, హరిక్రిష్ణ, శ్రీనివాస్‌గౌడ్, కోఆప్షన్ సభ్యుడు రహీమ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ చంద్రాగౌడ్, స్థానిక ఉపసర్పంచి శేఖర్, ప్రేరణ తరగతుల నిర్వాహకులు శివకుమార్, సంజీవరాయుడు, తెరాస నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

నర్సాపూర్ రూరల్: గ్రామాలను అభివృద్ధి బాట పట్టించడమే లక్ష్యమని జడ్పీ అధ్యక్షురాలు రాజమణి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నర్సాపూర్ మండలంలోని లింగాపూర్‌లో జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం సర్పంచి సువర్ణ, అశోక్‌గౌడ్ కుమారుడు స్వర్గీయ వినయ్‌గౌడ్ స్మారకార్థం గాంధీ విగ్రహం ఏర్పాటుచేయగా దాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ చంద్రాగౌడ్, ఎంపీడీవో శ్రవణ్‌కుమార్, తహసీల్దారు మనోహరచక్రవర్తి, ఎస్ఐ వెంకటరాజగౌడ్ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి గ్రామీణ తపాల కార్యాలయాలు బంద్



వెల్దుర్తి తపాలా కార్యాలయం

వెల్దుర్తి: తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు బుధవారం నుంచి దేశవ్యాప్తంగా అఖిల భారత గ్రామీణ తపాల ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు మల్లేశం తెలిపారు. మంగళవారం సాయంత్రం వెల్దుర్తికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. కమలేష్ చంద్ర కమిటీ చేసిన ఏడో వేతన సంఘం సిఫార్సులను అమలు చేయాలనే డిమాండ్‌తో ఈ సమ్మె చేస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ తపాల ఉద్యోగులను సివిల్ సర్వెంట్లుగా గుర్తించి 8 గంటల పని మాత్రమే కల్పించాలన్నారు. అఖిల భారత గ్రామీణ తపాల ఉద్యోగుల సంగం పిలుపు మేరకు జరుగుతున్న ఈ సమ్మెతో జిల్లాలో 125కు పైగా గ్రామీణ తపాలాకార్యాలయాలు మూతపడనున్నాయి.

తీవ్ర జ్వరంతో చిన్నారి మృతి

వెల్దుర్తి: వెల్దుర్తి మండలం ఆరెగూడెం గ్రామంలో తీవ్ర జ్వరంతో విద్యార్థిని మడిగే నిక్షిత(9) మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి జరిగింది. విద్యార్థిని తల్లిదండ్రులు నెల్లూరు, నాగలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం.. నిక్షితకు రెండు రోజుల కిందట జ్వరం రాగా గ్రామంలో దొరికే మందులు వేశారు. ఎంతకు జ్వరం తగ్గకపోవడంతో సోమవారం రాత్రి వెల్దుర్తిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించిందని హైదరాబాద్‌కు తీసుకెళ్లమని అక్కడి వైద్యులు సూచించారు. ఈ మేరకు హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో విద్యార్థిని మృతి చెందింది. ఈమె స్థానిక ప్రభుత్వ పాఠశాలలో అయిదో తరగతి చదువుతోంది.

స్ఫూర్తి చాటిన దాతలు



విద్యార్థులకు పళ్లేలు ఇస్తున్న సురేందర్

బెజ్జంకి, న్యూస్‌టుడే: మండలంలోని బేగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో పాల్గొన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు, కరీంనగర్ ఒకటో పట్టణ ఎస్సై మామిడాల సురేందర్ తన తండ్రి భూపతి స్మారకార్థం 300 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేందుకు పళ్లేలు పంపిణీ చేశారు. ఇదే గ్రామానికి చెందిన సురేందర్ గతేడాది అనాథ పిల్లలకు పళ్లేలు పంపిణీ చేయగా ప్రతి ఏటా ఇచ్చేందుకు హామీ ఇచ్చారు. గూడెం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సర్పంచి హన్మాండ్ల లక్ష్మారెడ్డి రూ.10 వేలు అందజేయగా అదే స్ఫూర్తితో ఎస్ఎంసీ ఛైర్మన్ కొమురయ్య రూ.6 వేలు, పవనపుత్ర యువజన సంఘం సభ్యులు రూ.6 వేలు, ఎస్ఎంసీ ఉపాధ్యక్షులు లింగారెడ్డి రూ.వెయ్యి చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ముత్తన్నపేటలో సర్పంచి గాజె సుకన్య 35 మంది విద్యార్థులకు పళ్లేలు అందజేయగా తాగునీటికి శుద్ధిజలం ఏర్పాటుకు హామీ ఇచ్చారు. సర్పంచి శంకరమ్మ, ఎంపీటీసీ సభ్యుడు జయరాం, ప్రధానోపాధ్యాయులు షాబుద్దీన్, శ్రీనివాస్, పాలకసభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



కృష్ణ (పాతచిత్రం)

నర్సాపూర్ రూరల్: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నర్సాపూర్ పట్టణంలో జరిగింది. స్థానిక ఎస్ఐ వెంకటరాజగౌడ్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా.. నర్సాపూర్‌కు చెందిన ఒంటెద్దు కృష్ణ స్థానిక ఓ పరిశ్రమలో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. సోమవారం సాయంత్రం ఇంట్లో నుంచి బయటికి వెళ్లి రాయరావు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. రాత్రి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు వెతకగా చెరువు వద్ద అతడి చెప్పులు, దుస్తులు కనిపించాయి. మంగళవారం ఉదయం చెరువులో గాలించగా మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ వివరించారు. మృతుడికి భార్య కమలతో పాటు అయిదేళ్లలోపు రాంచరణ్, వైశాలి పిల్లలు ఉన్నారు.

ప్రహరీ నిర్మాణంలో నాణ్యతకు తూట్లు



నీళ్లు పోస్తుండగా తొలగిపోతున్న సిమెంట్

హత్నూర: హత్నూరలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల చుట్టూ పునర్నిర్మాణం చేపటుడున్న ప్రహరీ పనుల్లో నాణ్యత లోపాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణలో కొనసాగాల్సిన పనులు ఆ శాఖ అధికారులెవరు అందుబాటులో లేకపోవడంతో గుత్తేదారు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నాణ్యతాప్రమాణాలకు తూట్లు పొడుస్తున్నారు. ఇసుకకు బదులుగా స్థానికంగా లభించే దిబ్బమట్టితో తూతూ మంత్రంగా పనులు చేపడుతున్నారని స్థానికులు ఆరోపించారు. క్యూరింగ్ సక్రమంగా చేయకపోవడంతో కట్టడాలు కూలిపోతున్నాయి. మంగళవారం పనులను పరిశీలించేందుకు వెళ్లిన అధికార పార్టీ నేతలు నాణ్యతాలోపాలను ఎత్తి చూపుతూ వెంటనే పనులను నిలిపివేయించారు. గతంలో గురుకులాన్ని సందర్శించి గురుకులాల రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ప్రహరీ నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేశారు. దీని టెండర్‌ను హైదరాబాద్‌కు చెందిన ఓ గుత్తేదారు దక్కించుకోగా.. వెల్దుర్తి మండలానికి చెందిన ఓ వ్యక్తి సబ్ కాంట్రాక్ట్ తీసుకుని పనులు చేపట్టాడు. పనులను పరిశీలించగా.. లోపాలు వెలుగుచూడటంతో ఈ విషయాన్ని హత్నూర సమాఖ్య అధ్యక్షుడు దుర్గారెడ్డి, తెరాస మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డిలు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. పీఆర్ ఏఈ మక్బూల్‌ను చరవాణిలో సంప్రదించగా బుధవారం డీఈతో కలిసి పరిశీలిస్తానని సమాధానం ఇచ్చినట్లు దుర్గారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. బుధవారం మరోసారి అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.



నిర్మాణంలో వాడుతున్న దిబ్బమట్టి

ఉత్తమ సేవకు 'ప్రశంస'

న్యూస్‌టుడే, సిద్దిపేట, సిద్దిపేట టౌన్: స్వాతంత్ర్య దిన వేడుకలు అధికారులు, ఉద్యోగుల్లో ఆనందాన్ని నింపాయి. సిద్దిపేటలో మంగళవారం జరిగిన సమీకృత స్వాతంత్ర్య దిన సంబురాల్లో జిల్లాలో వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, పాలనాధికారి వెంకటరామ రెడ్డి ప్రశంసా పత్రాలు అందజేశారు. అత్యుత్తమ సేవలతో ఉద్యోగుల ప్రోత్సాహక పథకంలో భాగంగా రాష్ట్ర స్థాయి పురస్కారాలకు ఎంపికైన ముగ్గురు ఉద్యోగులకు ఇదే వేదికపై ప్రశంసా పత్రాలు అందజేశారు. ఉత్సాహభరిత వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రశంసాపత్రాలు అందుకున్న అధికారులు ఇలా...!



మంత్రి హరీశ్‌రావు, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకుంటున్న తొలిముగ్గురు కిరణ్‌కుమార్, దుర్గాప్రసాద్, షెకావత్ హుస్సేన్ (రాష్ట్రస్థాయి పురస్కారం). జిల్లాస్థాయిలో ప్రశంసాపత్రాలు అందుకుంటున్న శ్రవణ్‌కుమార్, వేణుమాధవరెడ్డి, శ్రీనాథ్, విజయభాస్కర్‌రెడ్డి, రవి, ప్రభాకర్, శ్రవణ్‌కుమార్. (చిత్రాలు కుడి నుంచి ఎడమకు..)



ఐ.శ్రీనివాస్, పద్మాకర్, రాజేశం, రత్నాకర్‌రెడ్డి, రామేశ్వర్, సైదులు, ఆంజనేయులు, సతీశ్, నిరంజన్, సుభాష్ గౌడ్



శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రాజులు, శ్రీశైలం, పరశురాం, చతుర్వేది, ప్రగతి, ఆంజనేయులు, కనకయ్య, సమీ ఉర్ రెహమాన్



శశివర్ధన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, సంపత్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, భవాని, బాలభాస్కర్, రాజు, కల్పన, లక్ష్మీ, గోపాల్



మహేశ్, విక్రమ్‌రెడ్డి, సామ్య, సతీశ్, లక్ష్మణ్, వెంకటనారాయణ, కిషన్, సంతోషిబాయి, శ్రీనివాస్, రామేశ్వర్‌రావు



ఎజాస్ అహ్మద్, కిరణ్, హనుమంతరావు, దీప్తి-నాగరాజు

స్వాతంత్ర్య సంబురం..

● ఉప్పొంగిన ఉత్సాహం
● దేశభక్తి పరిమళం

న్యూస్‌టుడే, సిద్దిపేట, సిద్దిపేట టౌన్

దేశభక్తిని జ్వలింపజేసే సాంస్కృతిక కార్యక్రమాలు... పోలీసుల సత్తా చాటే కవాతు... అభివృద్ధిని ప్రస్ఫుటించే శకటాలు, స్టాళ్ల ప్రదర్శన...ఆహూతుల కరతాళ ధ్వనుల మధ్య స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం సంబురంగా జరిగాయి. జిల్లా కేంద్రం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సమీకృత వేడుకలు జాతీయతాభావాన్ని తట్టిలేపాయి. రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, పాలనాధికారి వెంకటరామ రెడ్డి, ఇన్‌ఛార్జి సీపీ చంద్రశేఖర్‌రెడ్డి, జేసీ పద్మాకర్, డీఆర్వో చంద్రశేఖర్ సహా జిల్లా అధికారులు భాగస్వాములయ్యారు. ఎజాజ్ అహ్మద్ వ్యాఖ్యానం అలరించింది. స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించి వారిని గౌరవించారు. జిల్లాగా అవతరించాక తొలిసారి జరిగిన స్వాతంత్ర్య దిన వేడుక విశేషాలివి...!

అదుర్స్...! వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో కట్టిపడేశారు. దేశభక్తి, జాతీయతాభావానికి ప్రతీకగా నిలిచే పాటలపై అద్భుతంగా నృత్యం చేసి భళా అనిపించారు. 'వందనమమ్మా...ఓ అమ్మా భారతమ్మా నీకు వందనమమ్మా.., దండాలమ్మా దండాలు భరతమాతా దండాలు..., పుణ్యభూమి నాదేశం నమో నమామి..! అనే దేశభక్తి పాటలపై జాతీయ జెండా చేబూని స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చేసిన నృత్యాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. బోనాల పండగ వచ్చింది డోలు.. అంటూ తెలంగాణ సాంస్కృతిక వైభవం చాటే పాటపై చేసిన నృత్యం అదుర్స్ అనిపించింది. మాయదారి మత్తు వదలరా..! అనే పాటపై మత్తు పదార్థాలు, పానీయాలకు దూరంగా ఉండాలని చాటుతూ చేసిన నృత్యం చైతన్యాన్ని రగిల్చింది. స్వాతంత్ర్య సమరయోధుల గొప్పతనం, సైనికుల ధీరత్వం, త్యాగం చాటేలా ఆసాంతం సాంస్కృతిక కార్యక్రమాలు చైతన్య పవనాలు వీయించాయి.

బహుమతి పొందిన పాఠశాలలు ఇవే..

సాంస్కృతిక ప్రదర్శనల్లో గజ్వేల్ జీడీఆర్ పాఠశాల ప్రథమ, తడ్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ, సిద్దిపేట సెలెస్టియల్ పాఠశాల తృతీయ స్థానాల్లో నిలిచాయి. సిద్దిపేట శుభోదయ, విద్యావర్ధిని, చిన్నకోడూరు జడ్పీహెచ్‌ఎస్‌లు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నాయి.

శకటాలు, స్టాళ్లు...!

రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు కళ్లకుకట్టేలా వేడుకల్లో శకటాలు, స్టాళ్ల ప్రదర్శన జరిగింది. మా భూమి..మా పంట ప్రధాన నినాదంతో వ్యవసాయ శాఖ శకటం ప్రదర్శించింది. గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రస్ఫుటించేలా పశుసంవర్ధక శాఖ, బిందు, తుంపర సేద్యం, మల్చింగ్, షెడ్‌నెట్ విధానంపై ఉద్యాన శాఖ, మహిళా శక్తి, ఉపాధి హామీ పథకం ప్రాధాన్యతపై జిల్లా గ్రామీణాభివృద్ధి, వజ్ర వాహనం, డాగ్ స్క్వాడ్‌తో పోలీసు, హరితహారంపై అటవీ, తట్టు, రూబెల్ల టీకాల ప్రాధాన్యం చాటుతూ వైద్యా రోగ్య, మిషన్ కాకతీయ ప్రాధాన్యంపై నీటిపారుదల, మిషన్ భగీరథపై ఆర్‌డబ్ల్యూఎస్, రెండు పడకగదుల ఇళ్ల ప్రాధాన్యం చాటేలా శాఖలు శకటాల ప్రదర్శన జరిపాయి. వాటి ముందు అధికారులు, ఉద్యోగుల బృందం కదులుతుండగా శకటాలు అనుసరించాయి. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో డప్పు, డోలు వాద్యకళాకారుల ప్రదర్శన ఆకర్షణగా నిలిచింది. వీటితో పాటు వివిధ అంశాలపై 14 శాఖలు స్టాళ్లను ఏర్పాటు చేశాయి. సందర్శకులు వీటిని పరిశీలించారు.

● రెండు పడక గదుల ఇళ్ల పథకం ప్రాధాన్యత చాటేలా ప్రదర్శించిన శకటానికి ప్రథమ, పశు సంవర్ధకశాఖ శకటానికి ద్వితీయ బహుమతి లభించాయి. విద్యార్థులు, అధికారులకు రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు, పాలనాధికారి వెంకటరామరెడ్డి బహుమతులు అందించారు.

మేము సైతం... 'స్వచ్ఛభారత్' కోసం...

చేర్యాల, మద్దూరు (న్యూస్‌టుడే): స్వచ్ఛతే సమగ్ర అభివృద్ధికి మార్గమని భావించిన ప్రభుత్వాలు 'స్వచ్ఛ భారత్'కు పలు కార్యక్రమాలు చేపడుతున్నాయి. అనేక ప్రోత్సాహకాలను ఇస్తున్నాయి. ఇంటింటికీ శౌచాలయం నిర్మించుకునేందుకు నగదు సైతం ఇస్తున్నాయి. అయినా ఆశించిన రీతిలో పురోగతి సాధించడం లేదు. కొన్ని గ్రామాలు ఇంటింటికీ శౌచాలయాన్ని నిర్మించుకొని ఆదర్శంగా నిలుస్తున్నాయి. చేర్యాల మండలం పెద్దరాజుపేట గ్రామస్థులు మరో అడుగు ముందుకేసి బహిరంగ మలమూత్ర విసర్జనకు రూ.500 జరిమానా విధించాలని నిర్ణయించుకున్నారు. ఈ స్ఫూర్తితో కొన్ని గ్రామాలు ముందుకు వస్తున్నాయి. ఇటీవల కొన్నాళ్లుగా శతశాతం శౌచాలయాలు నిర్మించుకుంటామని గ్రామాల్లోని మహిళలు ప్రతిజ్ఞ చేస్తున్నారు. దేశవ్యాప్తంగా సాగుతున్న ఈ ఉద్యమానికి 'మేము సైతం..' అంటూ మద్దూరు మండలం సలాఖపురం జడ్పీఎస్ విద్యార్థులు ముందుకు వచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బహిరంగ మలమూత్ర విసర్జనను నిషేధిస్తూ పాఠశాలలో మంగళవారం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచి కామిడి రజిత, పంచాయతీ వార్డు సభ్యులు సైతం చేతులు కలిపారు. అంతేకాకుండా మంగళవారం పంచాయతీలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. 'బడి పిల్లలు, వారి తల్లిదండ్రుల ఆకాంక్ష మేరకు గ్రామంలో బహిరంగ మలమూత్ర విసర్జనను నిషేధిస్తున్నట్లు' గ్రామసభ తీర్మానించింది. ఈ తీర్మానాన్ని జిల్లా అధికారులకు వెంటనే పంపించారు. బడిపిల్లల ఆకాంక్ష మేరకు అన్ని గ్రామాల ప్రజల్లో ఆలోచన రావాలని ఆశిద్దాం.



ప్రతిజ్ఞ చేస్తున్న మద్దూరు మండలం సలాఖపురం జడ్పీఎస్ విద్యార్థులు

సిద్దిపేట

కృష్ణాష్టమి వేడుకల్లో మంత్రి

పుల్లూరు (సిద్దిపేట రూరల్): మండలంలోని పుల్లూరు యాదవ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో మంత్రి తన్నీరు హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకులు వెంకట్ యాదవ్, యాదగిరి గౌడ్ తదితరులు ఉన్నారు.

సిద్దిపేట, న్యూస్‌టుడే: సిద్దిపేటలోని పీఏసీఎస్‌లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం జరిపారు. పీఏసీఎస్ ఛైర్మన్ నల్ల నరేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉద్యోగులు, డైరెక్టర్లు పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఛైర్మన్ వేముల వెంకట్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ నందిని శ్రీనివాస్, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.


మున్సిపల్ కార్యాలయంపై ఛైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, నాయకులు


పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో..


ఇందూరు కళాశాలలో సంబురాలు


తెఐకాస ఆధ్వర్యంలో..

సంబురంగా పంద్రాగస్టు వేడుకలు



జిల్లా భాజపా కార్యాలయంలో... లింగారెడ్డిపల్లిలో..


సీపీఐ జిల్లా కార్యాలయం వద్ద..

సిద్దిపేట టౌన్: పంద్రాగస్టు వేడుకలు సంబురంగా జరిగాయి. మంగళవారం జిల్లా కేంద్రంలోని వివిధ పార్టీలు, సంఘాలు, విద్యా, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు నినాదాలతో మార్మోగాయి. పురవీధులు విద్యార్థుల ర్యాలీలు.. ప్రదర్శనలతో సందడిగా మారాయి. ● అహింసామార్గంలో శాంతియుత వాతావరణంలో ఉద్యమం చేపట్టి స్వాతంత్ర్యాన్ని దక్కించుకున్నామని, స్వాతంత్రోద్యమం అన్నింటా గొప్పగా నిలిచిందని జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి ప్రతిమ అన్నారు. సిద్దిపేట కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. శాంతి, సామరస్యపూరిత వాతావరణంలో సులభంగా లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా టైపిస్టు హమీద్‌ను సత్కరించారు. సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటలింగం, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. ● పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి సీపీ చంద్రశేఖర్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. అదనపు సీపీ బాపురావు, ఆర్ఐ కిషన్‌రావు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు. ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ● పట్టణంలో మంత్రి నివాసంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి మంత్రి హరీశ్‌రావు జెండా ఆవిష్కరణ చేశారు. స్త్రీ, శిశు సంక్షేమ ఆర్గనైజింగ్ కార్యదర్శి బూర విజయ, మల్లేశం, రాధాకృష్ణశర్మ, నాయకులు తదితరులు ఉన్నారు. స్థానిక సెయింట్ జాన్స్ పాఠశాలలో ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ జెండావిష్కరించారు. తెఐకాస ఆధ్వర్యంలో జిల్లా ఛైర్మన్ బాపురావు జెండా ఎగురవేశారు. ప్రతినిధులు శ్రీనివాస్, లక్ష్మి, శివకుమార్, తదితరులు ఉన్నారు. ● సిద్దిపేటలో తెదేపా పార్టీ కార్యాలయం ఆవరణలో తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దరిపల్లి చంద్రం, నాయకులు తాటికొండ రమేశ్, దరిపల్లి శ్రీను, మల్లేశం, మధుసూదన్‌రెడ్డి, రాజశ్రీ, రఘుపతిరెడ్డి తదితరులు ఉన్నారు. పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌వర్మ, సీపీఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి మందపవన్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పదో వార్డు పరిధి హనుమాన్‌నగర్‌లో యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సీతాబాల్ నేతృత్వంలో, కోర్టు ఎదురుగా ముస్లిం సోదరులు, రైతు బజార్‌లో జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేశారు. ● పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు, కమిషనర్ రమణాచారి నేతృత్వంలో జెండావిష్కరణ చేపట్టారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. లాల్‌కమాన్‌పై జాతీయ జెండాను ఆవిష్కరించారు. కౌన్సిలర్లు, నాయకులు, ఉద్యోగులు తదితరులు ఉన్నారు. ఇందూరు కళాశాలలో స్వాతంత్ర్య దిన సంబురాలు అలరించాయి. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రిన్సిపల్ ప్రభుజీబెన్‌కాప్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు. స్ఫూర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు రజనీకాంత్, ప్రతినిధులు పాల్గొన్నారు. ● పొన్నాల జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకలో సినీ నటుడు శ్రీనివాస్ మాట్లాడారు. మహనీయులను ఆదర్శంగా తీసుకొని చదువులో రాణించాలని సూచించారు. హెచ్‌ఎం ఉమాదేవి, సర్పంచి రాజమణి, ఉపసర్పంచి ప్రసాద్, నాయకులు శ్రీనివాస్, బాలరంగం తదితరులు ఉన్నారు.

సిద్దిపేట రూరల్: పంద్రాగస్టు వేడుకలను సిద్దిపేట మండలంలో ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో ఉప తహసీల్దార్ జానకి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పుల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సిద్దిపేట గణేష్‌నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పదో తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయుడు అశోక్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

చిన్నకోడూరు: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచి ఉమేష్‌చంద్ర, ఉప తహసీల్దార్ రాజిరెడ్డి, ఎంఈవో గోపాల్‌రెడ్డి, ఎంపీడీవో జాఫర్ ఖాన్, ఎస్సై అశోక్, వైద్యురాలు సరిత, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భూపాల్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.సుధాకర్‌రెడ్డి, పశువైద్యులు పర్శరాములు, ఏఎంసీ ఛైర్మన్ కుంట వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్లు బాల్‌రెడ్డి, పాపయ్య, చంద్లాపూర్ పశుసంవర్ధక కళాశాలలో మోహన్‌లాల్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ పద్మలత, కస్తూర్బా పాఠశాల ముందు ఎస్‌వో శారద, ఐకేపీ కార్యాలయం ముందు మహిపాల్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు ఎంపీపీ మాణిక్యరెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు కమల, వైస్ ఎంపీపీ శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు కలీమోద్దీన్, ఏఎంసీ వైస్ ఛైర్మన్ నారాయణ కలిసి మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అన్ని గ్రామాల్లో పాఠశాల విద్యార్థులతో ప్రభాత భేరీ నిర్వహించగా, మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థుల కవాతుతో పాటు అల్లీపూర్ ఉన్నత పాఠశాల, మాచాపూర్, చిన్నకోడూరు ప్రాథమిక పాఠశాల చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల ముందు సర్పంచులు, యువజన, కుల, కార్మిక సంఘాల ముందు ఆయా అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.


సెయింట్ జాన్స్ పాఠశాలలో ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్

బెజ్జంకి, న్యూస్‌టుడే: మండలవ్యాప్తంగా స్వాతంత్ర్య దిన సంబరాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, కుల, యువజన సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు అట్టహాసంగా నిర్వహించగా వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దామోదర్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, వ్యవసాయ విపణిలో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ కార్యాలయంలో ఛైర్మన్ రవీందర్‌రెడ్డి, ప్రభుత్వాసుపత్రిలో వైద్యాధికారి వినోద్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై అభిలాష్, ఇతర కార్యాలయాల్లో అధికారులు మువ్వన్నెలా జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు జెండాలు చేతపట్టుకొని నినాదాలు చేస్తూ ప్రధానవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. విభిన్న వేషధారణాలతో అలరించారు. అనంతరం పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. చీలాపూర్ గ్రామ యువజన సభ్యులు మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో జెండాలు చేతపట్టుకొని ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పాలకసభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

సిద్దిపేట అర్బన్: స్వాతంత్ర్య దిన వేడుకలను మంగళవారం సిద్దిపేటలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని భాజపా కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు నరోత్తంరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, రామచందర్‌రావు, జనార్దన్, మోహన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు. ● తడ్కపల్లి ఆవాస విద్యాలయంలో ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించి సంబురాలు జరుపుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు. ● మండలంలోని లింగారెడ్డిపల్లిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు బాలయ్య జెండాను ఆవిష్కరించారు. నాయకులు రాజు, ఎల్లయ్య, స్వామి, రామస్వామి తదితరులు ఉన్నారు.

చంద్లాపూర్ (చిన్నకోడూరు): ప్రతి విద్యార్థి పటిష్ట ప్రణాళికతో శ్రమిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రధానోపాధ్యాయుడు రామస్వామి అన్నారు. మండల పరిధి చంద్లాపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య దినం నేపథ్యంలో చదువులో రాణిస్తున్న విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకాలను అందించారు. గ్రామానికి చెందిన యాళ్ల మల్లవ్వ-వెంకట్‌రెడ్డిల స్మారకార్థం కిషన్‌రెడ్డి పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.4500లతో పాటు వెండి పతకాన్ని అందించారు. గ్రామానికి చెందిన నీరజ, బుర్ర చంద్రంగౌడ్, పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వాసుదేవరెడ్డిలు అందించిన రూ.4500 లతో పాటు ఆకుల బాలయ్య అందించిన వెండి పతకాన్ని చదువులో ఉత్తమంగా నిలిచిన ఎ.రాకేష్, ఎస్.జ్యోతి, కె.అపర్ణలకు అందించారు. ఎంపీటీసీ సభ్యురాలు అరుణ, తెరాస నేతలు భద్రయ్య, చంద్రమౌళి, ఎస్ఎంసీ ఛైర్మన్ హరిబాబు పాల్గొన్నారు.


బెజ్జంకిలో యువజన సంఘాల సభ్యుల సంబరాలు


లక్ష్మీదేవిపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచి ఎల్లవ్వ


చిన్నకోడూరులో ఉప తహసీల్దార్..


వ్యవసాయ విపణి కార్యాలయం ముందు..

సిద్దిపేట

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చిన్నకోడూరు: మండల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు చిన్నకోడూరు సెక్షన్ విద్యుత్ శాఖ ఏఈ కృష్ణప్రసాద్ తెలిపారు. మండలంలోని గోనెపల్లి, మల్లారం, మేడిపల్లి, చౌడారం గ్రామాల ఉప విద్యుత్తు కేంద్రాల పరిధిలో మరమ్మతు పనుల నిమిత్తం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా పూర్తిగా నిలిపి వేస్తున్నామని, రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

తట్టు, రుబెల్లా టీకా వేయించాలి

సిద్దిపేట, న్యూస్‌టుడే: తట్టు, రుబెల్లా వ్యాధుల నుంచి పిల్లలను రక్షించేందుకు టీకా వేయించాలని రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు సూచించారు. ఈ నెల 17 నుంచి వచ్చే నెల 25 వ తేదీ వరకు ప్రభుత్వం ఉచితంగా ఈ టీకా ఇస్తుందన్నారు. లయన్స్ డిస్ట్రిక్ 320-డి క్లబ్ ఆధ్వర్యంలో ఈ టీకా వేయించాలనే ప్రచారంలో భాగంగా రూపొందించిన బెలూన్‌ను మంగళవారం పురపాలిక కార్యాలయంలో ఎగరేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ...9 నెలల నుంచి 15 ఏళ్ల వయస్సు ఉన్న వారికి టీకా వేయించాలన్నారు. లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మామిడాల శ్రీనివాస్ మాట్లాడుతూ...యునిసెఫ్, లయన్స్ క్లబ్, ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇందులో భాగంగా హోర్డింగ్, కరపత్రాలతో పాటు వివిధ రూపాల్లో టీకా వేయించాల్సిన ఆవశ్యకతపై ప్రచారం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఛైర్మన్ రాజనర్సు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కైలాసపతి, సత్యనారాయణ పాల్గొన్నారు.

సత్వరం విస్తరణ పూర్తిచేయాలి

పట్టణంలో మెదక్ రహదారి విస్తరణ పనులు త్వరగా పూర్తిచేయాలని మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆదేశించారు. తాత్కాలిక కలెక్టరేట్‌లో వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డివైడర్‌పై మొక్కలు నాటాలన్నారు. హైదరాబాద్ రహదారిలో 8 కి.మీ.మేర డివైడర్లపై డ్రిప్ బిగించే ప్రక్రియ పూర్తయిందని, మరో 4 కి.మీ. పనులు కొనసాగుతున్నాయని ఉద్యాన శాఖ జిల్లా అధికారి రామలక్ష్మి తెలిపారు. విభాగినిపై పూల మొక్కలు నాటాలని మంత్రి సూచించారు. జిల్లాలో బిందు, తుంపర సేద్యం పరికరాల పంపిణీ తీరుపై ఆరా తీశారు. జేసీ పద్మాకర్ పాల్గొన్నారు.

రూ.5 లకే భోజనం

కలెక్టరేట్‌కు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు, పట్టణంలోని కూలీలకు హరే రామ హరేకృష్ణ ట్రస్ట్ ద్వారా రూ.5కే భోజనం పెట్టిస్తామని రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. పట్టణంలో ఎన్జీవో భవన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరీశ్‌రావు మాట్లాడుతూ...త్వరలో ఈ ప్రక్రియ చేపడతామన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ప్రతిభ చాటిన పదో తరగతి విద్యార్థులకు పతకాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు అంజయ్య, గ్యాదరి పరమేశ్వర్ పాల్గొన్నారు.



బహుమతితో విద్యార్థులు

విజేతలకు బహుమతుల ప్రదానం

సిద్దిపేట టౌన్: జిల్లా క్రీడా శాఖ, ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన ఫుట్‌బాల్ పోటీల్లో గెలుపొందిన వారికి మంత్రి హరీశ్‌రావు మంగళవారం బహుమతులు ప్రదానం చేశారు. జూనియర్ విభాగంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రథమ, వికాస్ పాఠశాల ద్వితీయ, సీనియర్ విభాగంలో ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రథమ, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ద్వితీయస్థానాల్లో నిలిచాయి. ఇన్‌ఛార్జి సీపీ చంద్రశేఖర్‌రెడ్డి, క్రీడా శాఖ అధికారి వెంకటేశ్వర్లు, నీటి పారుదల శాఖ అధికారి రవీందర్‌రెడ్డి, ఏసీపీ నర్సింహారెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రాంరెడ్డి, ఫుట్‌బాల్ అసోసియేషన్ నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

రెనాల్ట్ కారు షోరూం ప్రారంభం



షోరూంను ప్రారంభిస్తున్న మంత్రి

సిద్దిపేట, న్యూస్‌టుడే: సిద్దిపేటలో రెనాల్ట్ కారు షోరూంను రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కారులో కూర్చొని దానికి సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో బల్దియా ఛైర్మన్ కడవేర్గు రాజనర్సు, సంస్థ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు రజనీకాంత్, యుగంధర్, సేల్స్ హెడ్ సదాశివరావు, బ్రాంచి మేనేజర్ అనుదీప్ పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

సిద్దిపేట టౌన్: పేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి పాఠశాల యాజమాన్యం సాయం అందించింది. పట్టణంలోని వికాస్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని పి.సౌమ్యశ్రీ తొలినుంచి చదువులో ఉత్తమంగా రాణిస్తోంది. ఇటీవల వైద్యవిద్యలో ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలో మెరుగైన ర్యాంకు సాధించింది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పాఠశాల అధ్యక్షుడు డా.భాస్కర్‌రావు, ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, హెచ్ఎంలు మధుమోహన్‌లు కలిసి రూ.21 వేల ఆర్థిక సాయాన్ని మంగళవారం అందించారు. ప్రతిభ చాటే విద్యార్థులను తప్పక ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు.

త్వరలో పేదలకు రెండు పడక గదుల ఇళ్లు: మంత్రి

సిద్దిపేట అర్బన్: పార్టీలతో నిమిత్తం లేకుండా అర్హులైన పేదలను గుర్తించి త్వరలో రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామని రాష్ట్రమంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలోని చర్చి ఆవరణలో పరలోక యాత్ర రథాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే తొలిసారిగా క్రైస్తవ సోదరులకు ప్రభుత్వ నిధులతో వాహనాలను సమకూర్చామని తెలిపారు. చర్చి ఆవరణలో రూ.25 లక్షలతో భవన నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు, కమిషనర్ రమణాచారి, ప్రసాద్, అనిల్, సురేష్, విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

● సిద్దిపేటలోని రాఘవేంద్రనగర్‌లోని మచ్చవాని కుంట మరమ్మతు పనులకు రూ.26.20 లక్షలు మంజూరు అవగా మంత్రి హరీశ్‌రావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి చెరువును, సమీపంలో నిర్మిస్తున్న మురుగు కాలువలను పరిశీలించారు. అనంతరం ప్రశాంత్ నగర్‌లోని పంచముఖి హనుమాన్ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాస్, లక్ష్మి, నాయకులు రాజు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



పరలోక యాత్ర వాహనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు

సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాం




గోసేవలో వాసవి క్లబ్‌ల ప్రతినిధులు

సిద్దిపేట టౌన్: పట్టణంలోని గోశాలలో వాసవి, వనితా, యూత్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం గోసేవ నిర్వహించారు. గోవులకు ఆకుకూరలు, వివిధ రకాల పదార్థాలను ఆహారంగా అందించారు. ఈ సందర్భంగా క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు గంప శ్రీనివాస్ మాట్లాడుతూ. . సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామన్నారు. పేదలకు సహకారం అందించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. అంతకుముందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రతినిధులు వేణు, అమర్, కృష్ణమూర్తి, బాలయ్య, నవీన్, శ్రీనివాస్, వాసవి, శశాంక్, శివకుమార్, తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా.. ఉట్టి కొట్టిన యువత

సిద్దిపేట టౌన్: పట్టణంలోని గణేశ్‌నగర్‌లో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి ఉట్టికొట్టే కార్యక్రమాన్ని వేడుకగా చేశారు. ఈ సందర్భంగా యువత, చిన్నారులు పోటీపడ్డారు. చిన్నారులు రాధాకృష్ణులు, గోపికల వేషధారణతో అలరించారు. సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రతినిధులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో యువత, చిన్నారులు

CLASSIFIEDS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 351/- చిల్లర ధర రూ॥ 4.10 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

BUSINESS OFFER

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 77308 39945.

పేపర్‌ప్లేట్స్ బిజినెస్ ద్వారా నెలకు మంచి ఆదాయాన్ని సంపాదించుకోండి. మీ పూర్తి అడ్రస్ మాకు SMS చేయండి ఓంశక్తి ఎంటర్ ప్రైజెస్: @ 9711069965, 9643727150.

LAND FOR SALE

సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండు నుండి 15 కి.మీ. దూరంలో కరీంనగర్ హైవేకు అనుకొని మజీద్‌పూర్ చౌరస్తా మేడ్చల్ క్రాస్ దగ్గర 23 ఎకరముల భూమి అమ్మకానికి కలదు. Cell: 9866122639, 8247369929.

PLOT FOR SALE

హైద్రాబాద్ ఇల్లుకట్టుకొనుటకు అనుకూలమైన HMDA లేఅవుట్ గేటెడ్ కమ్యూనిటి గండిమైసమ్మ 'X' రోడ్స్ దగ్గర బాలానగర్ & మియాపూర్ నుండి 12KM రింగ్‌రోడ్ 1KM. Bank Loans స్పాట్ రిజి॥ ✆ 9912297624

WANTED

శిరీషా ఎస్టేట్స్, పోతిరెడ్డిపల్లిలో ప్లాట్స్/ సంగారెడ్డిలో అపార్ట్‌మెంట్ అమ్మకానికి ఉంటే మాకు తెలియచేయండి. ✆ 9492094754

JOBS

Job Supported Medical Coding & CPC Traning for Bachelor & PG (Pharmacy, Nursing, Micro Biology, MLT) & BPT by Experts @ Joshi Medicode, Ameerpet & Dilsukhnagar. 9642830333.

నిరుద్యోగులకు శుభవార్త. హైదరాబాద్‌లో కొత్తగా ఓపెన్ చేసిన MNC కంపెనీలో పర్మినెంట్ జాబ్స్ కలవు. (Males) ఎటువంటి ఫీజు లేదు. వయస్సు 18-26. నెలకు 10-15 వేలు సంపాదన. రూమ్, ఫుడ్ ఫ్రీ. కృష్ణ ✆ 9030225252

S.K.V.R. కంపెనీలో పనిచేయుటకు B.Sc (కెమిస్ట్రీ), ITI ఆల్ ట్రేడ్స్, హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్, సూపర్‌వైజర్, లేడి టెలికాలర్స్ కావలెను. జీతం: 10,000/- - 17,000/- PM డైరెక్ట్ సంప్ర॥ ✆ 9705549598/ 9553632447.

సదాశివపేటలోని ప్రముఖ కంపెనీలో పనిచేయడానికి అనుభవం గల I.T.I. ఫిట్టర్లు/ వెల్డర్స్, హౌస్ కీపింగ్ బాయ్స్ వెంటనే కావలెను. PF+ ESI+ వసతి+ Food. ✆ 9666578684

Paytm ekyc Update చేయడానికి Smart Phone కలిగిన యువతీ, యువకులు కావలెను. జీతం: 12,000. ✆ 9490522635

దుర్గ TVS సంగారెడ్డిలో పూర్తి కంప్యూటర్ పరిజ్ఞానం కల్గిన లేడీ రిసెప్షనిస్ట్ మరియు వర్క్‌షాప్ మేనేజర్‌గా పనిచేయుటకు B.Tech, M.Tech, ITI మెకానికల్ Eng పూర్తి చేసుకున్న అనుభవజ్ఞులైన మరియు ఉత్సాహవంతులైన వ్యక్తులు కావలెను. ✆ 9490796981, 9676156202.

MSWIPE టెక్నాలజీ Pvt. Ltd. జీతం 8 to 15 వేలు. స్వైపింగ్ మిషన్స్ సేల్స్ చేయుటకు Executives కావలెను. 7306518841.

ACCOUNTING

Wanted Sales&Accountants Executives @ Varun Moters (p) Ltd, Narayankhed &jogpet ✆ contact;9160103828

TOURS & TRAVELS

శ్రీ మానస ట్రావెల్స్ కావేరి నది పుష్కర యాత్ర 3/9 శ్రీరంగం, రామేశ్వరం, పళని 12 రో. 38 క్షే॥ రూ. 8000. 15/9 తలకావేరి, గోకర్ణం, మైసూరు 10 రో. 22 క్షే॥లు. బ+టీ+బో 9000/- సం: 9493609403

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సిద్దిపేట జిల్లా రిజర్వాయర్ల ఖిల్లా

- మత్స్యకారుల దశ తిరగనుంది..
- ఈ సారి 74 కోట్ల చేపపిల్లల పంపిణీ
- రూ.1000 కోట్ల బడ్జెట్: మంత్రి హరీశ్‌రావు



మత్స్యకారుల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న హరీశ్‌రావు

సిద్దిపేట, న్యూస్‌టుడే: 'మత్స్యశాఖకు ఈ బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించాం... సముద్రతీరం ఉన్న రాష్ట్రాలు కూడా ఈ స్థాయిలో కేటాయింపులు చేయలేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతతో మత్స్యకారుల దశ తిరిగిందని' రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలో చేప పిల్లల పంపిణీపై మంగళవారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.... ఈ సారి రాష్ట్ర వ్యాప్తంగా 74 కోట్ల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వర్షపాతం తక్కువగా నమోదైన నేపథ్యంలో జిల్లా అంతట ఒకేసారి పంపిణీ చేస్తామన్న భావనతో కాకుండా ఎక్కడ వర్షాలు పడి చెరువులు నిండితే అక్కడ వెంటనే చేప పిల్లలు పంపిణీ చేయాలన్నారు. చెరువులు, కుంటలన్నింటిలో చేపలు పెంచే ప్రక్రియ చేపట్టామని, ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. గతేడాది 24 కోట్ల చేప పిల్లలు పంపిణీ చేయగా... ఈ సారి మరింత భారీగా ఈ ప్రక్రియ చేపట్టామన్నారు. భారీ వలని 75 శాతం రాయితీపై ఇస్తున్నామన్నారు. ఐస్ ఫ్యాక్టరీ యూనిట్లను కూడా 75 శాతం రాయితీపై మత్స్యకారులకు ఇస్తామన్నారు. వలలు, తెప్పల యూనిట్ వ్యయం రూ.20 వేలు ఉండగా.. అందులో రూ.15 వేలు రాయితీ ఇస్తున్నామన్నారు. ట్రాలీ ఆటోల యూనిట్ వ్యయం రూ.5 లక్షలు ఉండగా అందులో రూ.3.75 లక్షలు రాయితీ ఇస్తున్నామన్నారు. మత్స్యకారులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.6 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా రిజర్వాయర్ల ఖిల్లాగా మారనుందని, నాలుగు రిజర్వాయర్లలో భవిష్యత్తులో కోట్లాది చేప పిల్లలను పెంచవచ్చన్నారు. కాలువల ద్వారా గోదావరి జలాలతో చెరువులను నింపుతామన్నారు. భవిష్యతులో మత్స్యకారులు వర్షాల కోసం మొగులు వైపు చూడాల్సిన అవసరం ఉండదన్నారు. దళారుల వలలో చిక్కవద్దని, మత్స్యకారులే చేపలు విక్రయించి లబ్ధి పొందాలన్నారు. మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నామని, మెదక్‌లో 22న, సంగారెడ్డి జిల్లా సింగూరులో ఒకట్రెండు రోజులు అటూ ఇటూ అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మత్స్యకార సహకార సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నర్సింలు, ఉమ్మడి జిల్లా నోడల్ అధికారి లక్ష్మి నారాయణ, జిల్లా అధికారి లక్ష్మయ్య, మత్స్యకార సంఘం నేతలు గుండబోయిన వెంకటేశ్వర్లు, గౌటి మల్లేశం, అశోక్, బిజ్జు సత్తయ్య, శంకర్ ముదిరాజ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు న్యాక్ 'ఏ++' గుర్తింపు రావాలి

- ప్రభుత్వ వ్యవస్థలు బలోపేతం
- రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు

సిద్దిపేట, న్యూస్‌టుడే: సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఈ సారి న్యాక్ ఏ++ గుర్తింపు రావాలని, అందుకు అంతా కృషి చేయాలని రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. డిగ్రీ కళాశాలకు న్యాక్ పునర్ మదింపు ప్రక్రియకు యూజీసీ బృందం ఈ నెల 30, 31వ తేదీల్లో ఇక్కడికి రానుంది. ఇందులో భాగంగా 30న పూర్వ విద్యార్థులతో భేటీ అయి కళాశాల పురోగతిలో వారి పాత్రను మదింపు చేయనుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కీలక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హరీశ్‌రావు మాట్లాడుతూ... ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వవిద్యార్థులంతా 30న డిగ్రీ కళాశాలకు వచ్చి మరింత మెరుగైన రేటింగ్ సాధనకు కృషి చేయాలన్నారు. న్యాక్ బృందం రానున్న నేపథ్యంలో పెయింటింగ్, ఇతర వసతుల కల్పనకు రూ.25 లక్షల ఏసీడీపీ నిధులు విడుదల చేశామన్నారు. సిద్దిపేట విద్యాక్షేత్రంగా మారుతోందన్నారు. నియోజకవర్గంలో నాలుగు పాలిటెక్నిక్‌లున్నాయనీ, పూర్తి స్థాయి పీజీ భవనం రూపుదిద్దుకుంటోందనీ, ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు కానుందన్నారు. వ్యవసాయ పరిశోధన స్థానం ఏర్పాటైందని, త్వరలో కృషి విజ్ఞాన కేంద్రం రానుందన్నారు. తెరాస అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ విద్యా వ్యవస్థలు బలోపేతం అవుతున్నాయన్నారు. జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గతంతో పోలిస్తే 200-300 శాతం ప్రవేశాలు పెరిగాయన్నారు. రూ.2 కోట్లతో భవనాలు, మౌలిక వసతులు కల్పించడం అందుకు కారణమన్నారు. రాష్ట్రంలో 540 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయగా వాటిల్లో చేరిన విద్యార్థుల్లో 50 శాతం ప్రైవేటు బడుల నుంచి వచ్చిన వారేనన్నారు. వైద్య, వ్యవసాయ రంగం బలోపేతం అయిందన్నారు. కేసీఆర్, రమణాచారి వంటి మహామహులను అందించిన సిద్దిపేట డిగ్రీ కళాశాల ఖ్యాతి మరింత పెరిగేలా చూడాలన్నారు. కళాశాల ఏర్పాటులో కీలక భూమిక పోషించిన రాజేశ్వర్‌రావు, ఎడ్ల గురువారెడ్డిల కృషిని కొనియాడారు. ఉన్నత విద్యామండలి సభ్యుడు డాక్టరు పాపయ్య మాట్లాడుతూ... కళాశాల 2005లో బీ+ గ్రేడ్, 2011లో ఏ గ్రేడ్ పొందిందని, ఈ సారి అంతకన్నా మెరుగైన ర్యాంక్ కోసం యత్నించాలన్నారు. ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... ఏ+, ఏ++, ఓ గ్రేడ్‌లున్నాయనీ, ఏతో పోల్చితే ఇవి మెరుగైనవని... ఈ సారి వీటిల్లో ఏదో ఒకదాన్ని పొందాలన్నారు. కళాశాల అధ్యాపకుల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు డాక్టరు అయోధ్యరెడ్డి మాట్లాడుతూ... న్యాక్ బృందం రానున్న నేపథ్యంలో పూర్వ విద్యార్థులు ఏదో ఒక రూపంలో వెన్నుదన్నుగా నిలవాలన్నారు. పూర్వ విద్యార్థి పాల సాయిరాం మాట్లాడుతూ... తమ బ్యాచ్ తరపున రూ. 2 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సునీత అనే పూర్వ విద్యార్థి రెండు సౌర విద్యుత్ దీపాల వ్యవస్థ ఏర్పాటుకు చెక్కు రూపంలో ఆర్థిక సహాయం అందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టరు రవికుమార్, విశ్రాంత ఆచార్యులు రాజయ్య, వీరేశం, పూర్వ విద్యార్థులు రాంమోహన్, రంగాచారి, మోహన్‌లాల్, సాదత్ అలీ, మిట్టపల్లి శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, జగదీశ్వరాచారి తమవంతు పాత్ర పోషిస్తామన్నారు. సహాయ ఆచార్యులు డాక్టరు చెప్పెల హరినాథశర్మ, డాక్టరు గోపాల సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.



కూరుకుపోతున్న వాహనాలు

హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన మిషన్ భగీరథ పైపు లైన్లు వేసేందుకు తవ్విన కందకాలు ప్రమాదాలకు ఆలవాలంగా మారుతున్నాయి. భగీరథ గొట్టాలు వేసేందుకు రహదారి పొడవున కందకాలు తవ్వి పైపులు వేసి పూడ్చి వేశారు. వాటిని సరిగా పూడ్చక పోవడంత వర్షాలతో మట్టి కుంగిపోయి వాహనాలు దిగబడుతున్నాయి. మంగళవారం స్థానిక సిద్దిపేట రోడ్‌లో సిమెంట్ కాంక్రీట్ రెడీమిక్స్ వాహనం దిగబడిపోయింది. పలు ట్రాక్టర్లు, ఇతర వాహనాలకు ఇదే పరిస్థితి ఏర్పడుతోంది. కందకాలు తీసి పూడ్చిన చోట రోడ్డును పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉంది.

గాంధీ బాటలో రాష్ట్రాభివృద్ధికి కృషి



గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎలక్షన్‌రెడ్డి తదితరులు

రంగంపేట(గజ్వేల్): గాంధీ చూపిన మార్గంలోనే ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తోందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం రంగంపేటలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గంగుమల ఎలక్షన్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం బాగుపడుతుందని గాంధీ తెలిపారని, ఆయన చెప్పిన మార్గాన్ని అనుసరిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. విద్య, వైద్యం, రవాణా, ఉపాధి, గృహకల్పన ఇలా పలు కీలక రంగాల ద్వారా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. గజ్వేల్ మండలం కోమటిబండకు మిషన్‌భగీరథ పథకంతో జాతీయ గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ఆ గ్రామానికి మధిర గ్రామంగా ఉన్న రంగంపేటను పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎలక్షన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నియోజకవర్గం గజ్వేల్‌లో జరుగుతున్న అభివృద్ధి దేశానికే గర్వకారణంగా మారిందన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ ఛైర్మన్ గాడిపల్లి భాస్కర్, నాచగిరి ఛైర్మన్ కొట్టాల యాదగిరి, ఉపాధిహామీ పథకం రాష్ట్ర సలహా సంఘం సభ్యురాలు అమరావతి, స్థానిక సర్పంచి లహరి దుర్గారెడ్డి, తెరాస జిల్లా అధికార ప్రతినిధి పండరి రవిందర్‌రావు, తెరాసవి జిల్లా మాజీ అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు రజిత తదితరులున్నారు.



రెప్ప వాల్చని నిఘా!

ఊరూరా సీసీ కెమెరాల ఏర్పాటు ● జిన్నారం ఠాణా పరిధిలో నూరు శాతం ● రాష్ట్ర స్థాయిలో తొలి ప్రయత్నం

న్యూస్‌టుడే, జిన్నారం

జిన్నారం పోలీస్‌స్టేషన్ ఒక అడుగు ముందుకు వేసింది. తమ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. ఒక పోలీసు స్టేషన్ పరిధిలోని అన్ని పల్లెల్లో తొలిసారిగా ఏర్పాటు చేసిన ఠాణాగా వాసికెక్కింది. దీంతో నేర నియంత్రణ సులభంగా మారుతుందని అధికారులు భావిస్తున్నారు. ఇక్కడ విజయవంతమైతే జిల్లాలోని అన్నిప్రాంతాల్లోనూ ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయని పోలీసు అధికారులు చెబుతున్నారు.

జిల్లా అధికారుల ఆదేశాలతో...

సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాలు, పటాన్‌చెరు డీఎస్పీ సూచన, స్థానిక సీఐ శ్యామల వెంకటేష్ సహకారంతో అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మొత్తం 9 గ్రామ పంచాయతీల పరిధిలో వీటిని ఏర్పాటు చేశారు. ప్రధానంగా ప్రజలను చైతన్యం చేయటంలో స్థానిక ఎస్.ఐ శ్రీనివాస్‌గౌడ్ చూపిన చొరవ అంతా.. ఇంత కాదు. ప్రతి గ్రామానికి తిరిగి యువతను, నేతలను కలిసి సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. దీంతో మొదటిసారిగా లక్ష్మీపతిగూడెం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరా ఏర్పాటు అయిన రెండో రోజే నల్తూరులో గొల్ల కిష్టయ్య అనే వృద్ధుడిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. ఈ కేసును ఛేదించటంలో లక్ష్మీపతిగూడెంలో ఏర్పాటు చేసిన నిఘా కెమెరా ప్రధాన ఆధారమైంది. కేవలం మూడు రోజుల వ్యవధిలో నేరగాళ్లను పట్టుకొని కటకటాల పాలు చేశారు. దీంతో అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటామని గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఇప్పటి దాకా వావిలాల, నల్తూరు, కొడకంచి, సోలక్‌పల్లి, శివానగర్, అండూర్, ఊట్ల, మంగంపేట, జిన్నారం పంచాయతీల పరిధిలోని అన్ని గ్రామాల్లో కెమెరాలను అమర్చారు. గ్రామం బట్టీ దానికి ఉన్న ప్రధాన రహదారుల్లో సీసీ కెమెరాలను అమర్చినట్లు ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కేవలం గ్రామాల్లోనే కాకుండా మూడు కూడలు కలిసే రహదారుల వద్ద వీటిని ఏర్పాటు చేయటం విశేషం. ఉదాహరణకు ఊట్ల శివారులోని నమాజ్‌గడ్డ వద్ద మూడు కెమెరాలను ఏర్పాటు చేశారు.



జిన్నారం పోలీస్ ఠాణా ఆవరణలో...



జిన్నారం మండలం ఊట్ల శివారులోని నమాజ్‌గడ్డ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

అనేక ప్రయోజనాలు...

- సీసీ కెమెరాల వల్ల పోలీసు కేసుల దర్యాప్తు సులభమౌతుంది.
- దోపిడీ దొంగతనాలు, హత్యలు, ఇతర నేరాలు జరిగినపుడు ఇవి ఆధారం అయ్యే అవకాశం ఉంది.
- గుర్తు తెలియన వాహనాలు ఢీ కొట్టి వ్యక్తులు ప్రమాదాల బారిన పడినపుడు ఒక గ్రామంలో కాకపోయినా మరో చోట సంబంధిత వాహనాలు పట్టుకోవచ్చు.
- అతివేగంగా వాహనాలు నడిపేవారిని, పోకిరీలను గుర్తించటానికి వీలుకలుగుతుంది.
- అనుమానాస్పద వ్యక్తులను, అదృశ్యమయ్యే వ్యక్తుల వివరాలు తెలుసుకుంటారు.
- గత నెలలో మంగంపేటకు చెందిన అమ్మాయి కనిపించకుండా పోయినపుడు సీసీ కెమెరాయే ప్రధాన ఆధారమైంది. హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉన్న మండలం కాబట్టి ఆయా ప్రాంతాల్లో నేరాలు చేసి ఇక్కడికి వచ్చినా గుర్తించవచ్చు.

ప్రజా భాగస్వామ్యం... చైతన్యం...

సీసీ కెమెరాలను జిన్నారం పోలీస్‌స్టేషన్ పరిధి గ్రామాలలో ప్రజలే ఏర్పాటు చేసుకున్నారు. దీని అవసరమైన చైతన్యాన్ని పోలీసులు కల్పించారు. ప్రధానంగా ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ ప్రయత్నం ఫలించింది. ఇందుకు నల్తూరు ఘటన కలిసొచ్చింది. నేరగాళ్లను పట్టు కోవటానికి సీసీ కెమెరా తోడ్పాటును కళ్లారా చూసిన ప్రజలు స్వచ్ఛందంగానే ముందుకు వచ్చి ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో ఒక్కో గ్రామంలో ఏర్పాటు చేసిన కెమెరాలకు రూ.45 వేల నుంచి రూ.70 వేల వరకు ఖర్చు అయినట్లు చెబుతున్నారు. ప్రజలు సంపూర్ణంగా సహకరించటం వల్లనే రాష్ట్ర గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లలో జిన్నారం ముందుండటానికి కారణమైందని చెప్పవచ్చు.

కాలుష్య సమస్యకూ..

నిఘా కెమెరాల వల్ల ఇంకో సమస్యకు చెక్ పడనుందని స్థానికులు అంటున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో చాలా ఏళ్లుగా గుర్తు తెలియని పరిశ్రమలు ట్యాంకర్లలో ఘన, రసాయన వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పారబోస్తున్నారు. గతంలో జిన్నారం మండలం సోలక్‌పల్లి, మంగంపేట శివార్లలో వ్యర్థాలు పారబోశారు. ఇదే సమయంలో అటవీ ప్రాంతాల్లోనూ పారబోత సమస్య ఉంది. ఇప్పుడు ఊరూరా సీసీ కెమెరాలు ఉన్నాయి కాబట్టి స్థానిక పారిశ్రామికవాడల నుంచి తెచ్చినా, ఇతర ప్రాంతాల నుంచి తెచ్చి పారబోసినా దొరికి పోవటం ఖాయమని అంటున్నారు.

ఫలితం వెంటనే చూశాం..: శ్రీహరి, నల్తూరు

సీసీ కెమెరాల వల్ల కలిగే ఫలితాన్ని వెంటనే చూశాం. మా గ్రామానికి చెందిన ఓ హత్య ఎలాంటి ఆధారం లేదనుకున్న వారిని నిఘా కెమెరాలే పట్టిచ్చాయి. ఈ ఘటనతో అందరం సహకరించి కెమెరాలను ఏర్పాటు చేసుకున్నారు. ఇది పోలీసు శాఖ విజయమే.

అందరూ సహకరించారు..: శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ

సీసీ కెమెరాల ఏర్పాటు అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయటానికి అందరూ సహకరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో పటాన్‌చెరు డీఎస్పీ ప్రత్యేక చొరవ చూపారు. దీనికి స్థానిక సీఐ శ్యామల వెంకటేష్ పూర్తిగా సహకరించారు. ఫలితంగా కొన్ని రోజుల్లోనే నిఘా కెమెరాలు గ్రామాల్లో ఏర్పాటయ్యాయి. ఇందులో ప్రజలు అందించిన తోడ్పాటు అంతా ఇంత కాదు. చాలా వరకు చెప్పిందే తడవుగా ముందుకు వచ్చారు.

సర్కిల్ పరిధిలో..: వెంకటేష్, సీఐ, జిన్నారం

సీసీ కెమెరాల ఏర్పాటులో జిన్నారం ఠాణా ముందుంది. గుమ్మడిదల, హత్నూరా పరిధిలోని చాలా గ్రామాల్లోనూ ప్రక్రియ పూర్తి కావస్తుంది. ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటం చాలా ఆనందంగా ఉంది. దీని వల్ల పోలీసు కేసుల దర్యాప్తు సులభమౌతుందని భావిస్తున్నాం. బహుళ ప్రయోజన కరంగా సీసీ కెమెరాలు ఉన్నాయి. అనేక శాఖలకు తోడ్పడతాయని భావిస్తున్నాం.

ఆట..భవితకు బాట

(మొదటి పేజీ తరువాయి) అత్యాధునిక వసతులతో నిర్మితమైన క్రీడాప్రాంగణాన్ని సద్వినియోగపర్చుకోవాలని మంత్రి హరీశ్‌రావు ఆదేశించడంతో పాలనాధికారి వెంకటరామిరెడ్డి చొరవ చూపించారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు ఐదుగురితో కలిసి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. 16 క్రీడాంశాలకు సంబంధించిన పరికరాల్ని రూ.5లక్షలు వెచ్చించి ఇటీవలే కొనుగోలు చేయించారు. క్రికెట్ మైదానంతోపాటు పక్కనే ఉన్న ఇండోర్‌స్టేడియం, చిన్నమైదానాల్లో అన్ని ఆటల్ని ఆడించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఈనెల 4వతేదీన ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

జట్ల ఎంపిక

పాఠశాల విద్యతోపాటు ఇంటర్మీడియట్ ఆపై ఉన్నత చదువులు చదువుకుంటున్న ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల నుంచి ఇప్పటికే జట్లను ఎంపిక చేశారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల ప్రాతినిథ్యం ఉండేలా 16 రకాల క్రీడలను ఎంపిక చేశారు. క్రికెట్, వాలీబాల్, క్యారమ్స్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్‌లలో ఒక్కో ఆటకు సుమారు 30కి పైగా జట్లు సిద్ధమైనట్లు అధికారులు చెబుతున్నారు. మొత్తానికి 300కుపైగా జట్లను క్రీడాధికారులు గుర్తించారు. ఫుట్‌బాల్, క్యారమ్స్, చెస్, త్రైక్వాండో, టెన్నీకాయిట్ సహా అథ్లెటిక్స్‌లో పోటీలను నిర్వహిస్తారు. వాటికి అదనంగా ఈత కొలనులోనూ తర్ఫీదు ఇస్తారు. జిల్లా కేంద్రంలో రూ.5కోట్ల వ్యయంతో నిర్మించిన అధునాతన ఈత కొలను త్వరలోనే వినియోగంలోకి రానుంది.

సర్పంచిపై కేసు నమోదు

మనోహరాబాద్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఎగురవేసే క్రమంలో తలకిందులుగా ఎగురవేసిన సర్పంచిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మనోహరాబాద్ గ్రామ పంచాయతీ ఆవరణలో జెండాను తలకిందులుగా ఎగుర వేసి అవమానపరిచిన సర్పంచి సంతోషపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పెళ్లి కావడం లేదనే మనస్తాపంతో..
యువతి ఆత్మహత్య

కల్హేర్: తోటి స్నేహితురాళ్లకు పెళ్లిలు జరుగుతుంటే తనకు మాత్రం కావడం లేదనే మనస్తాపంతో చాకలి రాజమణి(26) పురుగులమందు తాగి ఆత్మహత్యచేసుకున్న ఘటన కల్హేర్‌లో సోమవారం రాత్రి జరిగింది. సిర్గాపూర్ ఎస్సై ఏడుకొండలు కథనం ప్రకారం... కల్హేర్ గ్రామానికి చెందిన చాకలి శంకర్ కూతురు రాజమణి పదోతరగతి వరకు చదువుకుంది. చిన్నప్పుడు ఆమె తలపై కిరోసిన్ దీపం పడటంతో సగభాగం, కుడిచేయికి కాలిన గాయాలయ్యాయి. దీంతో తాను అందంగా లేనని తరచుగా ఆమె మనస్తాపానికి గురయ్యేది. తనను పెళ్లి చేసుకోవడానికి ఎవ్వరూ ముందుకు రావడంలేదనే బెంగతో రాజయణి పురుగులమందు తాగడంతో నారాయణఖేడ్ ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ రాజయణి మృతిచెందినట్లు తెలిపారు.

అభివృద్ధిలో నవశకం

(మొదటి పేజీ తరువాయి) నడుం బిగిస్తున్నాం.

ఆరోగ్య జిల్లాగా.. కార్పొరేట్‌కు దీటుగా ఆస్పత్రుల రూపురేఖల్ని మార్చిన ఘనత మా ప్రభుత్వానిదే. రోగులకు అత్యుత్తమ సేవలు అందించే దిశగా సేవల్లో సమూల మార్పులు తీసుకొచ్చాం. సంస్కరణలతో కొత్త జవసత్వాల్ని వైద్యఆరోగ్యశాఖకు అందిస్తున్నాం. ముఖ్యంగా కేసీఆర్ కిట్ వచ్చాక జిల్లాలో 2130 ప్రసవాలు జరిగాయి వారిలో అర్హులైన 1935 మందికి కిట్‌లను పంపిణీ చేశాం. సిద్దిపేటలోని మాతా శిశు ఆస్పత్రిలో ఒక్కనెలలోనే 501 ప్రసవాలు జరగడం వైద్యచరిత్రలో కొత్త అధ్యయనానికి నాందిగా చెప్పొచ్చు. రాబోవు రోజుల్లో ఆరోగ్య జిల్లాగా సిద్దిపేటను ఉంచాలనే సంకల్పంతో ముందస్తు చికిత్సలు, టీకాలతో ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నాం. వైద్యకళాశాల ఏర్పాటు జిల్లా వాసులకు ఓ వరం. రూ.20కోట్లతో నిర్మిస్తున్న 300 పడక గదుల అధునాతన వైద్యశాల నిర్మాణం తుదిదశకు చేరింది. ఉద్యోగులు, జర్నలిస్టుల కోసం 'వెల్‌నెస్' కేంద్రాన్ని మంజూరు చేశాం. రాష్ట్రంలోనే తొలిసారిగా జిల్లాసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నాం.

డిజిటల్ తరగతులు

జిల్లాలోని 258 పాఠశాలల్లో డిజిటల్ తరగతులు కొనసాగుతున్నాయి. జూనియర్ కళాశాలస్థాయిలో సొంత భవనాలు నిర్మిస్తున్నాం. ఈ విద్యాసంవత్సరంలో కొత్తగా ఆరు గురుకులాలను ఏర్పాటు చేశాం. మొత్తంగా 36 గురుకులాలతో విద్యకు ఊపిరులు అద్దుతున్నాం. గడా (గజ్వేల్ ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ) నిధులతో గజ్వేల్‌లో ఎడ్యుకేషనల్ హబ్‌ను రూ42 కోట్లతో నిర్మించాం. మరో రూ.5కోట్లతో అక్కడి విద్యార్థులకు త్వరలో సకల వసతుల్ని కల్పించబోతున్నాం.

పేటకు మరో ఘనత

సిద్దిపేట పురప్రగతిలో మరో కీర్తి వచ్చి చేరింది. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ప్రతిష్ఠాత్మకమైన ఐఎస్‌వో 9001:2015 ధ్రువపత్రాన్ని అందుకున్న పట్టణంగా చరిత్రలో నిలిచిపోనుంది. ఇప్పటికే పట్టణ సుందరీకరణలో ఆదర్శంగా నిలుస్తోంది. రూ.29 కోట్లతో కోమటిచెరువుకు కొత్త సొబగుల్ని అద్దాం. రూ.5కోట్లతో పట్టణంలో నిర్మించిన అధునాతన ఈత కొలనును ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నాం. త్వరితగతిన ప్రజలకు సేవల్ని అందించాలనే తలంపుతో 'యాప్', సాంకేతిక పౌరసేవాకేంద్రాన్ని ఏర్పాటు చేశాం.

సంక్షేమ..వెలుగులు

జిల్లాలో కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్‌ల ద్వారా 4,098 మంది పేదింటి ఆడపడుచులకు ఆర్థిక సహాయాన్ని అందించాం. స్వయం ఉపాధి పథకాల కింద 2016-17లో నిరుద్యోగ పట్టభద్రులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 1045 మందికి రూ.2.78 కోట్లు, వెనుకబడిన కులాలకు చెందిన 584 మందికి రూ.6.84 కోట్లను మంజూరు చేశాం. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాన్ని తల్లీబిడ్డలకు అందించడమే కాకుండా రూ.17.73కోట్లతో 355 భవనాలను నిర్మిస్తున్నాం. జిల్లాలో 162లక్షల మందికిగాను రూ.17.49 కోట్ల ఆసరా పింఛన్లు పంపిణీ చేయిస్తూ ఆర్థికభరోసా కల్పిస్తున్నాం. సాదాబైనామాల క్రమబద్ధీకరణలో జిల్లాలో అనూహ్య పురోగతి కనిపిస్తోంది. ఇప్పటికే 37,995 సాదాబైనామాలను పరిష్కరించాం.

ప్రగతి ఫలాలిలా..

- మిషన్ భగీరథ పథకం ద్వారా 773 ఆవాసాలకు రూ.1321 కోట్ల అంచనా వ్యయంతో 485 ట్యాంకుల నిర్మాణం, 3400 కి.మీ మేర పైపులైన్ల ఏర్పాటును చేయిస్తున్నాం. 1.75లక్షల నల్లా కనెక్షన్లు ఇచ్చే ప్రక్రియ దాదాపుగా పూర్తి కావొచ్చింది.
- రుణమాఫీ కింద నాలుగు దఫాలుగా రూ.597 కోట్లతో 2.43లక్షల మందికి మేలు చేకూర్చాం. నాబార్డు నిధులతో జిల్లాలో 29 గోదాములను నిర్మిస్తూ రైతుల ఉత్పత్తుల నిల్వకు ఊతమిస్తున్నాం. సిద్దిపేట, గజ్వేల్ లో సమీకృత అధునాతన మార్కెట్ల కోసం రూ.20కోట్లు, గజ్వేల్, హుస్నాబాద్, చేర్యాలలో రైతుబజారుల ఏర్పాటుకు రూ.7.50కోట్లు ఇటీవలే మంజూరు చేశాం.
- నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే దిశగా వేగం పెరిగింది. ఇటీవలే పిట్టలవాడలో 20ఇళ్లను అందించాం. జిల్లాకు మొత్తంగా 12,114 ఇళ్లు మంజూరవగా 4,630 నిర్మాణపరంగా మంచి ప్రగతితో ఉన్నాయి. వచ్చే ఏడాది దసరా నాటికి గృహ ప్రవేశాలు జరిపిస్తాం.
- జిల్లాలో రూ.752కోట్లతో రోడ్ల మరమ్మతులు, వంతెనల నిర్మాణాలు చేపడుతున్నాం. 3125 పనులకుగాను 1825 పనులు పూర్తి చేశాం. ఉపాధిహామీ పథకంలో భాగంగా రూ.33కోట్లతో 733 సీసీ రోడ్లు వేయించాం.
- ఈఏడాది జూలై నుంచి 24గంటల నాణ్యమైన విద్యుత్తును వ్యవసాయానికి సరఫరా చేస్తున్నాం. రూ.87కోట్లతో 54 విద్యుత్ ఉప కేంద్రాల్ని నిర్మించాం. రూ.588కోట్లతో జిల్లాలో విద్యుత్తు వ్యవస్థలో సమూల మార్పుల్ని తీసుకొచ్చాం. గజ్వేల్ నియోజకవర్గంలో నిర్వహణ లోపాల్ని సవరించేందుకు ఏసీడీపీ నిధులతో రూ.4.69కోట్లను మంజూరు చేసినం. ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.
- 390 సంఘాల్లోని గొల్లకుర్మలకు 2880 యూనిట్ల గొర్రెల్ని పంపిణీ చేశాం. మత్స్యకారులకు జీవనోపాధి కోసం ఈ ఏడాది(2017-18)కి గాను రూ.2.88 కోట్ల చేపపిల్లలను 239 చెరువుల, 1120 కుంటల్లో పెంపకానికి తగిన చర్యలు చేపట్టాం.
- మనోహరాబాద్- కొత్తపల్లి రైలుమార్గం పనులు చకచకా జరుగుతున్నాయి. భూసేకరణ ప్రక్రియ చురుగ్గా సాగుతోంది.

ఉప్పొంగిన జాతీయభావం


జిల్లా కేంద్రంగా అవతరించాక తొలిసారిగా సిద్దిపేటలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం జాతీయభావాన్ని తట్టిలేపింది. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన వేడుకల్లో పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో కట్టిపడేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జెండా పండగ ఘనంగా జరిగింది. పిల్లల నుంచి పెద్దల వరకు ఉత్సాహంగా పాల్గొని మువ్వన్నెల పతాకానికి వందనం చేశారు.


- న్యూస్‌టుడే బృందం


హుస్నాబాద్ నగర పంచాయతీ కార్యాలయంలో ..


కోమటిబండ గుట్టపై మిషన్‌భగీరథ పథకం వద్ద..


సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి హరీశ్‌రావు


గజ్వేల్ మండలం రంగంపేటలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి


దుబ్బాకలో గాంధీ విగ్రహం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి


గజ్వేల్ పార్కు కూడలి వద్ద తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి


సిద్దిపేటలో దేశభక్తిని చాటిన విద్యార్థుల ప్రదర్శన


గజ్వేల్‌లోని విద్యాసౌధంలో అధ్యాపకులు, విద్యార్థులు


స్వాతంత్ర్య సమరయోధులతో మంత్రి హరీశ్‌రావు, కలెక్టర్ వెంకటరామరెడ్డి




పోలీసు కమిషనరేట్ కార్యాలయంపై ఇన్‌ఛార్జి సీపీ చంద్రశేఖర్‌రెడ్డి..




సిద్దిపేటలో అశోక చక్రాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థినులు



మొదటి బహుమతి అందుకున్న రెండు పడకగదుల ఇళ్ల శకటం


పశుసంవర్ధక శాఖ శకటం


హుస్నాబాద్‌లో విద్యార్థుల ర్యాలీ


వజ్ర వాహనంతో పోలీసుల కవాతు


చిన్నకోడూరు మండలం అల్లీపూర్‌లో విద్యార్థుల ప్రదర్శన


సిద్దిపేటలో జెండావందనం చేస్తున్న విద్యార్థినులు


జిల్లా కేంద్రంలో వేడుకలను తిలకిస్తున్న ప్రజలు


సిద్దిపేటలో కోర్టు ఆవరణలో జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి ప్రతిమ


దుబ్బాకలోని గాంధీ విగ్రహం వద్ద విద్యార్థుల బోనాల ప్రదర్శన


హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయంలో సాంస్కృతిక ప్రదర్శనలిచ్చిన విద్యార్థినులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న ఆర్డీవో శంకర్‌కుమార్


అక్కన్నపేటలో చదువుల్లో ప్రతిభ చూపిన వారికి నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్న తహసీల్దార్ రాంచందర్



ఉస్మానియాలో.. పచ్చదనం చప్పగా!

వృక్షాల సంరక్షణ సగానికంటే తక్కువే

వర్సిటీ 'గ్రీన్ ఆడిట్'లో వెల్లడైన నిజాలు

ఓయూ, న్యూస్‌టుడే

'విద్యాధనా'నికి.. 'పచ్చధనా'నికి ఆలవాలమై ఉండే ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో రోజురోజుకు హరితహారం తగ్గిపోతోంది. నగరంలోనే వృక్షాలతో నిండిన విశాలమైన ప్రాంతాలు తక్కువ. ఓయూ మాత్రం గతంలో అరుదైన వృక్షాలు, మొక్కలతో అలరారేది. శతవసంతాల ఉస్మానియా.. అధికారిక లెక్కల ప్రకారం 1,632 ఎకరాల్లో విస్తరించి ఉంది. దాదాపు 58 శాతం కంటే ఎక్కువ మొక్కలు, వృక్షాల విస్తరణకు అవకాశం ఉంది. ఒకప్పుడు ఎంతో దట్టమైన అడవి ప్రాంతంలా ఉండి ప్రత్యేక స్థానం ఉండేది. నగర నడిబొడ్డున ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు ఉన్న సమయంలోనూ వర్సిటీ ప్రాంగణంలో మాత్రం దాదాపు సగం మాత్రమే ఉండేది. ఇప్పటికీ నగరంలోని పలుప్రాంతాలతో పోల్చితే మెరుగైన వృక్ష సంపద ఉంది.

చెట్లు.. విద్యలో భాగమే

ఓయూ పచ్చదనంపై నిర్వహించిన 'గ్రీన్ ఆడిట్'లో విశ్వవిద్యాలయంలో పచ్చదనం గురించి విస్తుపోయే నిజాలను బయటకు తెచ్చారు. యూజీసీ నూతన నిబంధనల ప్రకారం ప్రతి విద్యాసంస్థ తప్పనిసరిగా గ్రీన్ ఆడిట్‌ను నిర్వహించాల్సి ఉంటుంది. ఈ నెల మూడో వారంలో యూజీసీ న్యాక్ గుర్తింపు కోసం పరిశీలన బృందం ఓయూకు వస్తుండడంతో న్యాక్ గుర్తింపు కోసం గ్రీన్ ఆడిట్‌ను నిర్వహించారు. గ్రీన్ ఆడిట్ యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులకు, అధ్యాపకులకు, ఉద్యోగులకు పచ్చదనం, పర్యావరణంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడమే. వాటిని ఎలా సంరక్షించాలి, పర్యావరణం సమతుల్యం దెబ్బతింటే సంభవించే అనర్థాలు ఎలా ఉంటాయి.. తెలియజేయడానికి నిర్వహిస్తారు. ఉస్మానియా యూనివర్సిటీలో గ్రీన్ ఆడిట్‌లో భాగంగా నాలుగు విభాగాలలో నిర్వహించారు. నీటి సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ, ఈ-వ్యర్థాలకు పర్యావరణహిత ముగింపు, పచ్చదనం పెంపుదలకు కృషి.

చెరువులకు గండ్లు

వర్సిటీ విస్తీర్ణంలో దాదాపు 70 శాతం వరకు భూమి.. వర్షపు నీటిని తనలో ఇంకించుకునే స్వభావం ఉంది. వర్సిటీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల వారికి వరం లాంటి వర్షపు బొట్టును భూమిలో ఇంకించడం వల్ల భూగర్భజలాల స్థాయి పెరుగుతుంది. స్థానికంగా బోరుబావులు పెరిగాయి. భూజలమట్టం తగ్గుతూ వస్తోంది. ఓయూలో రెండు పెద్ద చెరువులు ఉన్నాయి. వాటిలో మోహిని చెరువులో చాలా వరకు పూడిక ఉంది. చెరువు ప్రాంతంలో అక్రమ నిర్మాణాలతో దాని స్థాయి తగ్గింది. చెరువు కట్టకు పలు గండ్లు పడ్డాయి. నీళ్లు నిలవడం లేదు. చెరువులోకి రావాల్సిన నీటి కాలువలు దెబ్బ తిన్నాయి. నీటి వరదా చేరడం లేదు. వాటిని పునరుద్ధరించాలి. ఓయూలోని మొక్కలు, చెట్లు తదితరాలకు హుస్సేన్‌సాగర్ నుంచి నీళ్లు సరఫరా అవుతున్నాయి. నిజాం కాలం నాటి గొట్టాలు కావడంతో లీకేజీలు ఏర్పడ్డాయి. గత విద్యాసంవత్సరం సాగర్ నుంచి నీళ్లు దాదాపు రాలేదు. ఈ మధ్యనే కొంత వరకు పునరుద్ధరించారు. సరఫరా తీరును ఆధునీకరించాలని నిపుణులు చెబుతున్నారు. ఓయూలో ప్రతిరోజు దాదాపు 1.20 లక్షల లీటర్ల నీరు అవసరం ఉంది. అందులో దాదాపు 80వేల లీటర్లు విద్యార్థులు, ఉద్యోగుల అవసరం కాగా, 30 వేల లీటర్లు చెట్లకు, 10 వేల లీటర్లు ప్రయోగశాల, ఇతర పరిశోధనావసరాలకు వాడుతున్నారు. తాగునీటి సౌకర్యం కోసం 11 ఆర్వో వాటర్ ప్లాంట్లను ఇటీవల ఏర్పాటు చేశారు. కానీ ఆర్వోవాటర్ ప్లాంట్ నుంచి దాదాపు మూడో వంతు వాటర్ నిరుపయోగంగా మారుతోంది. మొక్కలకు వాటిని మళ్లించాల్సిన అవసరం ఉంది. అనేక వాటర్ ట్యాంకులకు నీళ్లు నిండగానే తెలిసేలా పరికరాలు లేకపోవడంతో వృథాగా పొర్లిపోతున్నాయి.

వ్యర్థాల నిర్వహణలోనూ వెనుకబాటు



800 ఎకరాల పచ్చదనం

గతంలో లాగా దట్టమైన అడవి లేకపోయినా నగరంలో ఉన్నా పచ్చని ప్రాంతాలలో ఓయూకు ప్రత్యేక స్థానం ఉంది. ఇప్పటికి ఇక్కడ దాదాపు ఎనిమిది వందల ఎకరాల మేరకు పచ్చదనం నిండి ఉంది. వాహనాల రాకపోకలు అధికమవడంతో కాలుష్యం పెరుగుతోంది. చారిత్రక కట్టడమైన ఆర్ట్స్ కళాశాల భవనం తన ప్రాభవాన్ని కాలుష్యం వల్ల కోల్పోతోందని సీనియర్ అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓయూలోని ట్రాఫిక్‌ను పూర్తిగా నియంత్రించి మరో మార్గం నిర్మిస్తామని నగర మేయర్ బొంతు రామ్మోహన్ హామీ ఇచ్చారు. దాదాపు సంవత్సరం అయినా ఇప్పటికీ చర్యల్లోనే ఉంది.

'పర్యావరణహిత క్లబ్ ఏర్పాటు చేయాలి'

యూనివర్సిటీలో పర్యావరణ పరిరక్షణ కోసం నూతనంగా యూనివర్సిటీ స్థాయిలో నేషన్ క్లబ్‌లను ఏర్పాటు చేసి, కళాశాల స్థాయిలో ఎన్విరాన్‌మెంట్ క్లబ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గ్రీన్ ఆడిట్ నిర్వహించిన ఓయూ జంతుశాస్త్రం అధ్యాపకుడు డా.శ్రీనివాసులు, వృక్షశాస్త్రం అధ్యాపకుడు డా.వెంకటరమణ తెలిపారు. ప్రస్తుతం ఓయూలోని హార్టికల్చర్, గ్రీన్‌బెల్టు, గార్డెనింగ్‌లకు సంచాలకుడిగా ప్రొ.చంద్రునాయక్ ఉన్నారు. ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం హరితహారంలో భాగంగా ఓయూ క్యాంపస్‌లో 15 వేల మొక్కలు, ఈ సంవత్సరం దాదాపు మూడు వేల మొక్కలు నాటినట్లు తెలిపారు. చిన్నాపెద్దా కలిసి ప్రాంగణంలో దాదాపు 15వేలకు పైగానే చెట్లుంటాయని చెప్పారు. మొక్కల పెంపకం, వృక్షాల సంరక్షణపై ప్రత్యేక చర్యలు చేపడతామని ఆయన వివరించారు.

చెట్ల లెక్క పరమాత్మకే తెలుసు!

క్యాంపస్‌లో ఎన్ని చెట్లు ఉన్నాయో కూడా పూర్తిస్థాయి గణంకాలు లేవు. వందలాది చెట్ల రకాలు, వివరాలు తీయడం కష్టంగానే ఉంది. 30 ఏళ్ల క్రితం గణాంకాల ప్రకారం ఓయూ క్యాంపస్‌లో దాదాపు 970 వృక్ష జాతులున్నాయి. ఆ సంఖ్య 638కి తగ్గిపోయాయని తెలుస్తోంది. ఇందులో 519 వృక్ష జాతులు కాగా, మిగిలినవి 119 గడ్డిజాతి మొక్కలు. 'లెడెబోరియా హైదరాబాదెన్సిస్' అనే చిన్న గడ్డిజాతి మొక్క కేవలం వర్సిటీలో మాత్రమే ఉంటుంది. సాలెపురుగు- 76 రకాలు, సీతాకోక చిలుకలు-45, తూనీగలు-28, సరీసృపాలు- 22, పక్షులు- 142, క్షీరదాలు- 21 రకాల జీవులు ఓయూలో ఆవాసం చేసుకున్నాయి. ఒక్కపుడు ఓయూలోని అడవుల్లో జింకలు స్వేచ్ఛగా జీవించేవి కానీ జన సంచారం అధికం కావడంతో వాటిని తరలించారు.

తప్పుడు సిమ్‌లు.. తప్పవు ఊచలు

- దొంగ పత్రాలతో సిమ్ కార్డు తీసుకున్నా, ఇచ్చినా జైలుకే...
- కేంద్రం మార్గదర్శకాలతో సిటీ పోలీసుల కార్యాచరణ
- వినియోగదారుల సేవా కేంద్రాలు... నెట్‌వర్క్ కంపెనీలపైనా కేసులు

ఈనాడు, హైదరాబాద్



తప్పుడు పత్రాలతో సిమ్‌కార్డులు తీసుకున్నా, వాటిని విక్రయించినా... ఇద్దరూ జైలుకు వెళ్లనున్నారు. అంతే కాదు.. సిమ్‌ను పనిచేసేలా చేసిన కస్టమర్ కేర్ నిర్వాహకులనూ పోలీసులు వదలరు. ఉగ్రవాదులు, నేరగాళ్లు విచ్చలవిడిగా సిమ్‌కార్డులను వినియోగిస్తుండడం, ముందస్తుగా యాక్టివేషన్ అయిన కార్డులూ మార్కెట్‌లోకి వస్తుండడంతో సిటీ పోలీసులు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు. హైదరాబాద్, ముంబయి, దిల్లీ, చెన్నై నగరాల్లో వేల సంఖ్యలో ప్రీయాక్టివేటెడ్ సిమ్‌కార్డులు ఉన్నాయన్న నిఘా వర్గాల సమాచారంతో ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొత్తగా మార్గదర్శకాలను రూపొందించింది. వీటి ఆధారంగా మొబైల్ కంపెనీల దుకాణాలు, పాన్ డబ్బాలు, కస్టమర్ కేర్ కేంద్రాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించనున్నారు. కొద్దిరోజుల క్రితం 'కాల్ రూటింగ్' కేంద్రంపై దాడులు నిర్వహిస్తే ఇద్దరు నిందితుల వద్ద 778 సిమ్‌కార్డులు పోలీసులకు లభించాయి. ఇకపై వాటి విక్రయం వరకే మాకు సంబంధం అంటూ నెట్‌వర్క్ కంపెనీలు తప్పించుకునే అవకాశాలు లేవని పోలీసులు తెలిపారు.

ప్రతి పత్రం పక్కాగా... సిమ్‌కార్డు కోసం ఇచ్చే పత్రాలు సక్రమంగా ఉండడంతో పాటు కొనుగోలు చేస్తున్న వ్యక్తి ప్రమాణ పత్రం ఉండాలి. సిమ్ కార్డు దరఖాస్తు తీసుకున్నాక విక్రేత సమక్షంలో సంతకం పెట్టాలి. దరఖాస్తులో అతికించిన ఫొటో, దరఖాస్తుదారుడిని పోల్చుకున్నాకే విక్రేత/ఏజెంట్ సిమ్‌కార్డును ఇవ్వాలి. సిమ్‌కార్డు ఇచ్చాక 24గంటల్లో సిమ్‌కార్డు పనిచేసేందుకు వెసులుబాటు కల్పించే కస్టమర్ కేర్ కేంద్రం కూడా దరఖాస్తుదారు వివరాలన్నీ మరోమారు క్షుణ్నంగా పరిశీలించాలి. కస్టమర్ కేర్ ప్రతినిధులకు అనుమానం వస్తే... సిమ్‌కార్డును యాక్టివేట్ చేయకుండా ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలి. లేని పక్షంలో టెర్మ్(టెలికాం ఎన్‌ఫోర్స్‌మెంట్ రీసోర్స్ మోనిటరింగ్ సెల్)కు సమాచారం ఇవ్వాలి. ఇవన్నీ చేయని పక్షంలో పోలీసులు తనిఖీలు నిర్వహించినప్పుడు కస్టమర్ కేర్ సెంటర్‌లో ఎవరు విధులు నిర్వహిస్తున్నారో వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తారు. ఇటీవల సైబర్‌క్రైమ్ పోలీసులు ఇద్దరు నేరగాళ్లను పట్టుకుంటే ఒకరి వద్ద 268, మరొకరి వద్ద 560 సిమ్‌కార్డులు లభించాయి. ఇవన్నీ ప్రీ-యాక్టివేటెడ్ కార్డులే.. అంటే అంతకుముందు వేరే వ్యక్తుల పేరుమీద ఇవన్నీ తీసుకుని ఉంటారని పోలీసు అధికారులు తెలిపారు.

మా సిమ్‌కార్డులే అమ్ముడు పోవాలని... స్మార్ట్‌ఫోన్ల విక్రయాలు పెరుగుతుండడంతో సిమ్ కార్డులకు గిరాకీ పెరిగింది. ధ్రువీకరణ పత్రాలుంటేనే వాటిని వినియోగదారులకు ఇవ్వాలి. మొబైల్ నెట్‌వర్క్ సంస్థల మధ్య విపరీతమైన పోటీ ఏర్పడటంతో సిమ్ కార్డుల విక్రయాలను పెంచుకోవాలన్న లక్ష్యంతో సంచార విక్రయాలను మొదలు పెట్టారు. వీటికీ లక్ష్యాలు విధించడంతో మార్కెటింగ్ సిబ్బంది రోజుకు కనీసం వంద కార్డులైనా విక్రయించాలన్న ఉద్దేశంతో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకున్నా ఇస్తున్నారు. వీటిని నేరగాళ్లు, ఉగ్రవాద సంస్థలు వినియోగిస్తున్నారంటూ కేంద్ర నిఘా సంస్థ హెచ్చరించడతో ధ్రువీకరణ పత్రాలు కచ్చితంగా కావాలంటూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయా కంపెనీలు ముందుగానే ఉపయోగంలో ఉన్నవి (ప్రీయాక్టివేటెడ్) అందిస్తున్నాయి. ఒక్క వినియోగదారుడు ఉంటే చాలు... సదరు వినియోగదారుడి పేరుమీద సిమ్ కార్డులు యాక్టివేట్ చేస్తున్నారు. అత్యవసరంగా సిమ్‌కార్డు అవసరం ఉన్నవారు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోయినా సరే... వారికి వాటిని ఇచ్చేస్తున్నారు. అవి తక్షణం పని చేస్తున్నాయి. నేరాలకు పాల్పడే ముఠాలు, అంతరాష్ట్ర ముఠా సభ్యులు హైదరాబాద్, సైబరాబాద్ పరిధుల్లో నివాసముంటూ ప్రీయాక్టివేటెడ్ సిమ్ కార్డులను తీసుకుంటున్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధుల్లో సంచలనం సృష్టించిన నేరాల్లో నిందితులు ప్రీయాక్టివేటెడ్ సిమ్‌కార్డులను వినియోగించారని పోలీసులు గుర్తించారు. పోలీసుల ఎదురు కాల్పుల్లో ఏడాది క్రితం మరణించిన గ్యాంగ్‌స్టర్ నయీం వద్ద 500కుపైగా కార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

దేశభద్రతకు కచ్చితంగా ముప్పే...

–ఎం.మహేందర్‌రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్

ప్రీయాక్టివేటెడ్ సిమ్‌కార్డులు దేశభద్రతకు ముప్పుగా మారే ప్రమాదం ఉంది. వీరు ప్రీయాక్టివేటెడ్ సిమ్ కార్డులను ఎక్కువ మొత్తానికి కొంటున్నారు. దిల్లీ నగరంలో సైబర్ నేరగాళ్లు వందల సంఖ్యలో వీటిని వినియోగిస్తున్నారు. కొత్త మార్గదర్శకాల నేపథ్యంలో నిబంధనలు పాటించని వారిపై చట్టపరంగా చర్యలు చేపట్టనున్నాం. ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతో పాటు నేరగాళ్లకు సిమ్‌కార్డులు ఇచ్చిన కంపెనీలపైనా కేసులు నమోదు చేస్తాం.

కాదేదీ వ్యర్థం.. ఉంది ఓ అర్థం!

సేంద్రియ ఎరువులు తయారుచేస్తోన్న రైల్వే

కార్యాలయాలు, భవనాల తోటలకు వినియోగం

కాచిగూడ, న్యూస్‌టుడే

తగిన దృష్టి పెట్టాలేగాని ఏదీ నిరుపయోగం కాదు.. ఏదీ వృథాగా పడేసేది కాదు. 'చెత్త' అనే పేరు వింటేనే పనికిరానిదిగా భావిస్తుంటాం. కానీ అదే చెత్తతో ఎరువు తయారుచేయొచ్చు. విద్యుత్తు ఉత్పత్తి చేయొచ్చు. సరిగ్గా దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ కూడా అదే ఆలోచన చేసింది. కాచిగూడ రైల్వే స్టేషన్, రైల్వే కాలనీల్లోని అధికారులు, సిబ్బంది నివాసాలు, రైల్వే క్యాంటీన్ల నుంచి సేకరించిన కూరగాయలు, ఆహార పదార్థాల వ్యర్థాలతో సేంద్రియ ఎరువులను తయారుచేస్తోంది. దానిని రైల్వే ఉన్నతాధికారుల కార్యాలయాలు, నివాసాలలోని తోటల్లో వినియోగిస్తోంది. దీని వల్ల ఆర్థికంగానూ ప్రయోజనం చేకూరుతోంది. వ్యర్థాలను సుదూర ప్రాంతంలో ఉన్న జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు తరలించే అవస్థ తప్పింది.



ఆహ్లాదకరంగా సికింద్రాబాద్ రైల్వే పరిసరాలు

బెంగళూర్ నుంచి కొనుగోలు

కాచిగూడ రైల్వే క్వార్టర్స్, రైల్వే క్యాంటీన్ల వద్ద కూరగాయలు, తినుబండారాల వ్యర్థాలు పేరుకుపోయి గతంలో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడేది. వీటితో స్థానికంగా దుర్గంధం వ్యాపించేది. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఈ స్టేషన్‌ను సందర్శించిన అప్పటి దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజనల్ మేనేజర్ (డీఆర్ఎం) అరుణాసింగ్ ఈ సమస్యకు పరిష్కారాన్ని కనుగొనాలని అధికారులకు సూచించారు. వ్యర్థాలతో సేంద్రియ ఎరువులను తయారుచేయొచ్చని అధికారులు ప్రతిపాదించారు. బెంగళూర్‌లోని ప్రైవేట్ సంస్థను సంప్రదించి రూ.5 లక్షల వ్యయంతో రీ కంపోస్ట్ యంత్రాన్ని ఈ యేడాది జనవరిలో కొనుగోలు చేశారు. దీనిని కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేసి నిర్వహణను రైల్వే ఆరోగ్య, పారిశుద్ధ్య విభాగానికి అప్పగించారు. దీంతో ఎరువు తయారుచేస్తున్నారు.



రీ కంపోస్టింగ్ యంత్రం

3 టన్నుల వరకు



తయారైన సేంద్రియ ఎరువు

రైల్వే వారు రీ కంపోస్ట్ యంత్రాన్ని కొనుగోలు చేయక ముందు ప్రతి నెలా కాచిగూడ స్టేషన్, క్వార్టర్ల ద్వారా 12 లారీల వరకు చెత్త, వ్యర్థాలు వచ్చేవి. వీటిని 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు తరలించేవారు. తద్వారా మానవ వనరుల సమయం, ఇంధనం వృథా అయ్యేది. ప్రస్తుతం వ్యర్థాలను రోజుకు 125 కిలోల వరకు రీ కంపోస్ట్ యంత్రంలో వేస్తున్నారు. యంత్రంలోని బ్యాక్టీరియా, తేమ, వేడి ప్రక్రియతో 25 నుంచి 30 కిలోల వరకు పొడి ఎరువు తయారవుతుంది. నెలకు నాలుగు క్వింటాళ్ల చొప్పున ఎరువు తయారవుతోంది. ఈ ఆగస్టు నాటికి మొత్తంగా 3 టన్నుల వరకు తయారు చేశారు. బహిరంగ మార్కెట్లో దీని విలువ రూ.2 లక్షల వరకు ఉంటుంది.

సత్ఫలితాలు వస్తున్నాయి



-సోమరాజు, సీనియర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్, కాచిగూడ రైల్వే స్టేషన్

ఎనిమిది నెలల క్రితం కొనుగోలు చేసిన రీ కంపోస్టింగ్ యంత్రంతో సత్ఫలితాలు వస్తున్నాయి. రైల్వే స్టేషన్, కాలనీల్లో పారిశుద్ధ్యం మరింత మెరుగైంది. చెత్త, వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించే సమస్య చాలావరకు తగ్గింది

కూరగాయల సాగు

ఈ సేంద్రియ ఎరువుతో స్థానికంగా కాచిగూడ రైల్వే స్థలంలో ప్రయోగాత్మకంగా పెసర పంటతో పాటు గోంగూర, పాలకూర, పొట్ల కాయ, బెండ, కాకర సాగు చేస్తున్నారు. అలానే ప్రతి నెలా నాలుగు క్వింటాళ్ల ఎరువును రైల్వే హైదరాబాద్ డివిజన్ ఇంజినీరింగ్ విభాగానికి ఇక్కడి నుంచి పంపిస్తున్నారు. వారు సికింద్రాబాద్ రైల్ నిలయం, హైదరాబాద్ భవన్, సౌత్ లాలాగూడలోని రైల్వే జీఎం, డీఆర్ఎంలు, ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్, రైల్వే సేఫ్టీ కార్యాలయాలు, ఆవాసాలలో గల తోటల్లోని మొక్కలకు వినియోగిస్తున్నారు. తద్వారా రసాయన ఎరువుల కొనుగోలు చాలా వరకు తగ్గిపోయింది. పర్యావరణ హితమూ సాధ్యమవుతోంది.



కాచిగూడలో సాగు చేస్తున్న పెసర

ధర్మం.. అధర్మంగా!

- లక్షలు దోచుకుంటున్న నకిలీ సేవా సంస్థలు
- ఉద్యోగస్థులను నియమించుకుని మరీ వసూళ్లు



హైదరాబాద్, న్యూస్‌టుడే

'తల్లిదండ్రులు లేని అనాథలకు ఎంతో కొంత సహాయం చేయండి...', 'విద్యార్థులకు ఆర్థికస్థోమత లేక చదువును మధ్యలో ఆపేస్తున్నారు. వారికి చేదోడుగా నిలవండి.' 'మలివయసులో బతకలేక జీవితంతో పోరాటం చేస్తున్న వృద్ధులకు మీరు చేసే సహాయం ఓ పూట తిండి ఖర్చుకు వస్తుంద'నే అమాయకపు పలకరింపులు మీకు ఎదురయ్యాయా? అయ్యో పాపం... అంటూ జేబులో ఉన్నది 'ధర్మం' చేసేముందు కాస్త పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. చిన్నసహాయమైనా అనాథలకు చేరుతుందా? అంటే పూర్తిగా అవును అని చెప్పలేని స్థితి. ట్రాఫిక్‌లో ఎక్కడపడితే అక్కడ అడ్డుతగిలి అమాయపు మాటలతో అమ్మాయిలు తీసుకునే 'ధర్మం' వారి కడుపునింపుకోవడానికేనని మరువద్దు. కొన్ని నకిలీ సేవా సంస్థలు స్థాపించుకుని సేవల పేరుతో ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారనే విషయం ఓ జాతీయ సంస్థ చేసిన సర్వేలో బట్టబయలైంది. ఎన్ని సేవా సంస్థలు నిజమైన సేవలందిస్తున్నాయన్న లెక్కలు ప్రభుత్వం వద్ద లేవని వివరించింది. నిత్యం ఎక్కడో ఒక చోట వెలుస్తున్న అక్రమ సేవా సంస్థలపై అధికారుల నిఘా లేకపోతే కోట్లాది రూపాయాలు అప్పనంగా అక్రమార్కుల చేతిలోకి వెళ్తాయని వివరించింది.

ఉద్యోగులను నియమించుకుని..

గ్రేటర్‌లో కొన్ని సేవా సంస్థలు డబ్బులు వసూలు చేయడానికి ఉద్యోగులను నియమించుకుంటున్నారు. వీరు ట్రాఫిక్ సిగ్నళ్లు, బస్టాప్‌లు, పార్కుల్లో ఇలా ఎక్కడపడితే అక్కడ కనిపించిన వారిని వదల్లకుండా అమాయక మొహాన్ని పెట్టి స్వచ్ఛంద సంస్థల్లోని అనాథలకు తోచినంత సహాయం చేయండని బతిమిలాడుతారు. ఇచ్చేంత వరకు అక్కడి నుంచి కదల్లరు. ఎంతో కొంత తీసుకుని వెళ్తారు. ఎందుకంటే వీరు ఉద్యోగస్తులు. సదరు ట్రస్టీ వారు టార్గెట్ పెట్టడంతో రోజుకు కనీసం రూ.వెయ్యి రూపాయలైనా సేవల పేరుతో అడుక్కోవాలి. అలా అయితేనే వీరి నెలసరి వేతనం చేతికందుతోంది. అది కూడా రూ.5 నుంచి 7వేలు మాత్రమే. యువతులు, యువకులు మహిళలు, పురుషులు, మైనర్లను కూడా ఉద్యోగులుగా చేర్చుకుని వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇలా నగరంలో నిత్యం సుమారు 200 మంది దాక ఉపాధి పొందుతున్నారనే విషయాలు వెలుగులోకి వచ్చాయి. మూడేళ్ల కిందట రామాంతాపూర్‌లో ఓ స్వచ్ఛంద సంస్థ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఆ సంస్థ యువతి అనాథ పిల్లల కోసం సహాయం చేయమని చెప్పడంతో.. సదరు దానకర్ణుడు.. సంస్థ కార్డు ఇస్తే... తన మనవరాలి జన్మదిన వేడుకలు అనాథ పిల్లల నడుమ జరుపుతామని చెప్పడంతో సదరు యువతి కంగుతిని నోటికొచ్చిన చిరునామాను చెప్పింది. మరుసటి రోజు అదే చిరునామా ప్రకారం వెళితే అక్కడ ఓ ఖాళీ స్థలంలో టీ కొట్టు ఉంది. సేవల పేరుతో దోచుకుంటున్నాడని అంబర్‌పేట పోలీస్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. అప్పట్లో ఈ ఉదంతం పెను సంచలనంగా మారింది. ఆ తరువాత కాలంలో ఎన్నో సేవాసంస్థలపై ఆరోపణలు వచ్చిన అధికారులు పెడచెవిన పెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏదైనా ఘటన జరిగితే కానీ అధికారులు దర్యాప్తు చేపట్టరని పలువురు దాతలు విమర్శిస్తున్నారు.

బడా కంపెనీలను సైతం..

ఉద్యోగులు తక్కువ మొత్తంలో వసూలు చేస్తే ఆయా సేవా సంస్థల నిర్వాహకులు మాత్రం కారులో హుందాగా వెళ్తూ వేలు, లక్షల రూపాయలు వసూళ్లు చేస్తున్నారని సర్వే వెల్లడించింది. ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న ఎన్ఆర్ఐ ట్రస్టులు, కులాలు, విద్యా, మెడికల్‌తో పాటు పలు పేర్లతో స్థాపించుకుని రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని వివరించింది. వాటిలో సగం మాత్రమే సేవలకు వినియోగిస్తూ మిగిలిన డబ్బులను వెనుకేసుకుంటున్నారని పేర్కొంది. ట్రస్టుల అక్రమ వ్యవహార కార్యకలాపాలు కోల్‌కతాలోనే అధికంగా కొనసాగుతున్నాయి. తరువాత స్థానంలో బెంగళూరు, చెన్నై ఇంకా పలు నగరాలు ఉన్నాయి. ఎన్ఆర్ఐల పేరుతో ముంబయి, బెంగళూరు, హైదరాబాద్‌లో ఉన్నాయని వివరించింది.



ముఖ్యమైన తేదీలు

★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *31* ఆగస్టు
★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *2* సెప్టెంబరు
★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేదీ: *11* సెప్టెంబరు
★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు

ప్రతిభ

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఉద్యోగాలు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ మొత్తం ఖాళీలు: 3562
★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.
★ **పరీక్ష విధానం:**
★ **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.
★ **మెయిన్ ఎగ్జామినేషన్:** రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.
★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.
★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.
★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15
★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు
★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేదీ: **5 సెప్టెంబరు**
వెబ్‌సైట్: **www.ibps.in**

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యుమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✲ మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)
✲ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్
✲ ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.
★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.
★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ సైన్స్/ హ్యుమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీజీడీబీఎం తోపాటు పీహెచ్‌డీ అవసరం.
★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: ***11 సెప్టెంబరు***
వెబ్‌సైట్: **nitrkl.ac.in**

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ మొత్తం ఖాళీలు: 15.
★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.
★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).
★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.
★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).
★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.
★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.
★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).
★ మెస్ సూపర్‌వైజర్ - 1.
★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: ***29 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్
★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).
★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.
★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.
★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1 లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.
★ **టైర్ – 2:** డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.
★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: ***2 సెప్టెంబరు***
★ వెబ్‌సైట్: **www.mha.nic.in**

ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20
★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5
★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2
★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోర్ ఆధారంగా.
★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు

★ వెబ్‌సైట్: **www.ongcindia.com**

Mail your feedback to
pratibhadesk@eenadu.net

ప్రవేశాలు

యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ అర్హత: హ్యుమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.
★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.
★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.
★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.
★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు
★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.
★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
★ పరీక్ష తేదీ: 5 నవంబరు

★ చివరి తేదీ: ***11 సెప్టెంబరు***
వెబ్‌సైట్: **cbsenet.nic.in**

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.
★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).
★ స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).
★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.
★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.
★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).
★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు
★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ చివరి తేదీ: ***31 ఆగస్టు***
★ వెబ్‌సైట్: **www.upsconline.nic.in**

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ ఖాళీలు: సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.
★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.
★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేదీ: ***22 సెప్టెంబరు***
★ వెబ్‌సైట్: **www.itbpolice.nic.in**

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 | Maximum Marks: 80 | Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.66 - 70): Study the following information carefully to answer the given questions.

In a college, there were 700 students in 2012. The college offers Engineering in five specializations - Computer Science, Civil, Electrical, Mechanical and Biotechnology. Out of the total number of male students in the college, 30% study Computer Science, 15% study Civil, 18% study Electrical, 12% study Mechanical and the remaining students study Biotechnology. Out of the total number of female students in the college, 35% study Computer Science, 5% study Civil, 20% study Electrical and 15% Study Mechanical. There are 75 female students in Biotechnology.

66. The number of male students in Biotechnology is what percent more than the number of female students studying in the same course?

1) $35\frac{1}{2}$ 2) $37\frac{1}{6}$ 3) $33\frac{1}{3}$ 4) $35\frac{1}{8}$ 5) $34\frac{1}{6}$

67. What is the respective ratio between the male students in Computer Science and the number of female students studying in the same course?



1) 15 : 8 2) 13 : 9 3) 8 : 7 4) 10 : 9 5) 4 : 3

68. What is the difference between the total number of female students in Electrical and Mechanical together and total number of males studying in the same courses together?

1) 12 2) 19 3) 15 4) 11 5) 17

69. The total number of male students in Civil and Computer Science together is what percent of the total number of students (male and female) studying in these two courses together?

1) 66 2) 62.5 3) 64 4) 65 5) 60

70. What is the average number of students (male and female) in Mechanical and Biotechnology?

1) 132 2) 124 3) 134 4) 128 5) 138

Directions (Q.71 - 75): What approximate value will come in place of the question mark (?) in the following questions? (You are not expected to calculate the exact value.)

71. 465.84 + 764.86 – 211.99 = ?

1) 1100 2) 1080 3) 1000 4) 1020 5) 1060

72. 149.9% of 149.9 + 149.9 = ?

1) 375 2) 400 3) 350 4) 425 5) 450

73. $3001 \times 749 \div 1001 - 1399 = ?$

1) 650 2) 700 3) 950 4) 850 5) 1000

74. $\sqrt{2642} - \sqrt{1156} + \sqrt{459} = ?$

1) 50 2) 90 3) 40 4) 20 5) 30

75. $\frac{901}{29} \times \frac{91}{301} \div \frac{51}{599} = ?$

1) 140 2) 120 3) 60 4) 80 5) 110

76. A man sold a wristwatch for Rs.2,400 at a loss of twenty five percent. At what rate should he have sold the wrist-watch to earn a profit of twenty five percent?

1) Rs.3,600 2) Rs.4,000 3) Rs.3,500 4) Rs.3,800 5) None of these

77. The average of five numbers is 56. If the average of first four numbers is 54, what is the value of the fifth number?

1) 68 2) 72 3) 56 4) 64 5) None of these

78. If a number is added to seven-ninth of thirty five percent of 900, the value so obtained is 325. What is the number?

1) 60 2) 120 3) 90 4) 180 5) None of these

79. The ratio between the three angles of a quadrilateral is 1 : 4 : 5 respectively. The value of the fourth angle of the quadrilateral is 60°. What is the difference between the value of the largest and the smallest angles of the quadrilateral?

1) 120° 2) 90° 3) 110° 4) 100° 5) None of these

80. What least number should be subtracted from 1740, so that it will be completely divisible by 88?

1) 156 2) 68 3) 58 4) 146 5) None of these

Key

66-3	69-5	72-1	75-5	78-5
67-3	70-3	73-4	76-2	79-1
68-3	71-4	74-3	77-4	80-2.

Explanations

1. $A \le R \le N = G \ge T > S$

Conclusions

I. A < S: Not True

II. A = S: Not True

(2-3):

$C > R \le E = T$

$R < Y; U \ge E$

$C > R < Y$

$Y > R \le E \le U$

$C > R \le E = T \le U$

2. Conclusions

I. C > Y: Not True

II. $U \ge Y$: Not True

3. Conclusions

I. $U \ge R$: True

II. $T \le U$: True

(4 – 5):

$P \ge R = B \le S$

$C \le B > Z$

$P \ge R = B > Z$

$Z < R = B \le S$

$C \le B \le S$

4. Conclusions

I. Z = P: Not True

II. $S \le Z$: Not True

5. Conclusions

I. C < S: Not True II. C = S: Not True

C is either smaller than or equal to S. Therefore, either Conclusion I or Conclusion II follows.

6.

$L \xrightarrow{+3} O \xrightarrow{-5} J$

$F \xrightarrow{+3} I \xrightarrow{-5} D$

$R \xrightarrow{+3} U \xrightarrow{-5} P$

$I \xrightarrow{+3} L \xrightarrow{+2} N$

$C \xrightarrow{+3} F \xrightarrow{-5} A$

7.

$B \xrightarrow{+1} C \xrightarrow{+2} E \xrightarrow{+3} H \xrightarrow{+4} L \xrightarrow{+5} \boxed{Q}$

(8 – 10):

7th	G
6th	C
5th	D
4th	A
3rd	F
2nd	E
1st	B

8. G lives on the topmost floor.

9. C lives immediately above D's floor.

10. F, D. B and G live on odd numbered floor. C lives on even numbered floor.

(11 – 15):

Person	Pen	Car	Watch
Suman	Parker	Mica	Samay
Mrudula	Cello	City	Citizen
Amir	Lamy	Santro	Timex
Veena	Lexi	WagonR	Titan
Harsh	Pointer	Swift	Fastrack

11. Suman likes Samay watch.

12. Harsh likes Pointer pen.

13. Harsh likes Fastrack watch.

14. Harsh likes Swift car.

15. Veena likes Titan watch.

16. It is requested to send another type of letter. It implies that format and emphasis of different types of letters is different. Again, it is clearly mentioned to send an official letter rather than semi-official letter on this subject.

Therefore, it is possible to send different types of letters on the same subject.

17. Only assumption I is implicit in the statement. The details of passengers are required for booking the tickets.

18. Clearly, both the assumptions are implicit in the statement.

19. The date of birth of Yasir is February 29. It means he was born in a Leap Year.

From statement I:

Leap Year between 2005 and 2011 was 2008.

From statement II:

2012 - 4 = 2008 and 2008 was a Leap year.

20. From statement I:

Out of 42 students, 38 play both chess and cricket and the remaining four play only cricket. Therefore, no student plays only chess.

(21-25):

Left | Q R T X U P W V S (all facing ↑) | Right

21. V sits seventh to the right of Q.

22. Q and S are seated at two extreme ends of the line.

23. Three persons - T, X and U - are seated between R and P.

24. T sits fifth to the left of V. Q sits fifth to the left of P. X sits fifth to the left of S.

25. Seventh from the left ⇒ W

Fifth from the right ⇒ U

P sits exactly between U and W.

(26 – 30):

Day	Person	City
Monday	R	New York
Tuesday	M	Bangkok
Wednesday	S	Tokyo
Thursday	O	Paris
Friday	P	Seoul
Saturday	N	Madrid
Sunday	Q	London

26. O attended Seminar on Thursday and Thursday – 1 = Wednesday.

N attended Seminar on Saturday and Saturday – 1 = Friday.

Q attended Seminar on Sunday and Sunday – 1 = Saturday.

S attended Seminar on Wednesday and Wednesday – 1 =Tuesday.

M attended Seminar on Tuesday and Tuesday + 2 = Thursday.

27. N attended Seminar in Madrid on Saturday.

28. P attended Seminar in Seoul on Friday.

29. The combination Thursday - O - Paris is correct.

30. R attended Seminar in New York on Monday.

M attended Seminar exactly between R and S.

P attended Seminar in Seoul on Friday.

31. The inference is definitely false. An example cannot support the inference.


32. The inference seems to be false as the use of term 'most' makes the inference doubtful. But the first part talks about the same.

33. Clearly, the inference is definitely true.

34. The advice is meant for all who are associated with business. Therefore, the inference is probably true.

35. In the passage it is mentioned that the author saw the film 'The wizard Oz' three times. It does not imply that he watches most movies more than twice.

36.



I. ✔ ✕ II. ✕ ✔

Either I or II follows.

(మిగతా వివరణలు రేపటి పేజీల్లో)



> ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి
>
> – అబ్రహం లింకన్

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం

ఒకే ప్రశ్న



‘ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద’ అని ఎవరిని అంటారు?

నవ్వుల జల్లులు!



తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?

రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!

- వాడపర్తి నవచరణ రాయుడు, గొల్లలవలస



తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?

వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!

- పి.వి. రమణకుమార్, చిలకలూరిపేట



ష్‌ష్‌ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!

‘చిన్నీ...’ అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్లేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీళ్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలసిమెలసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.

❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికీ ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయటపెట్టారు.

మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీళ్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్దర్న్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.

గబగబా అనండి!

- ▲ SANJEEV’S SIXTH SHEEP IS SICK
- ▲ DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.

గణ గణ గణ

చిలిపి ప్రశ్న



వినయ్ టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?

- సీహెచ్‌వీవీఎస్ మూర్తి, పాల్వంచ

భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?



ప్రశ్న: **మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?**

- కె. లావణ్య, కూచిపూడి

జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేకపోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి.

మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. ‘కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది’ అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.


- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

సుడోకు


ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

	4	3	7		5			
		5	2		1		4	
	6	2			4	8		
						4	8	
	8			7			3	
	5	9						
		6	9			5	7	
	7		4		2	1		
			6		7	9	2	

మొత్తం ఎన్ని?





ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?



బొమ్మలో ఉన్నవే

బొమ్మలో W ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?





సుడోకు:

1	4	3	7	8	5	6	9	2
8	9	5	2	6	1	3	4	7
7	6	2	3	9	4	8	5	1
6	3	7	1	2	9	4	8	5
4	8	1	5	7	6	2	3	9
2	5	9	8	4	3	7	1	6
3	2	6	9	1	8	5	7	4
9	7	8	4	5	2	1	6	3
5	1	4	6	3	7	9	2	8

జవాబులు: **బొమ్మలో ఉన్నవే:** Well. Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall **ఒకే ప్రశ్న:** ధన్వంతరి **చిలిపి ప్రశ్న:** టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! **మొత్తం ఎన్ని:** 16

‘మూడేళ్లలో తెరాస ప్రభుత్వం చేసిందేమీ లేదు’

హుస్నాబాద్, న్యూస్‌టుడే: గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టు పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగినవి తప్ప తెరాస ప్రభుత్వం చేసిందేమీ లేదని డీసీసీ అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి అన్నారు. మంగళవారం హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గౌరవెల్లి ప్రాజెక్టుపై రూ.800 కోట్లు ఖర్చు చేశామని శాసనసభ్యుడు సతీష్‌కుమార్ చెబుతున్నారని, వాటిని ఎక్కడ వెచ్చించారో తెలపాలన్నారు. మాఫియాకు చిరునామాగా, ప్రాజెక్టుల నిర్మాణాలను అడ్డుకుంటూ కంట్లో నలుసుగా కాంగ్రెస్ మారిందన్న రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలు బాధ కల్గించాయన్నారు. ప్రాజెక్టులను తాము అడ్డుకోమని, సర్వం కోల్పోతున్న నిర్వాసిత రైతులను సంతృప్తి పరిచేలా పరిహారం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. పోలీసుల నీడన పాలన సాగుతోందని, తెలంగాణ ఐకాస ఛైర్మన్ కోదండరాం యాత్రను అడ్డుకుంటున్నారన్నారు. వీటన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెబుతారన్నారు. విలేకరుల సమావేశంలో సింగిల్ విండో ఛైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, డీసీసీ కార్యదర్శులు కోమటి సత్యనారాయణ, హసన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాల సంజీవరెడ్డి, వాలా నవీన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లింగమూర్తి, నేతలు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన**, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు**: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహావిష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: బృందావనం** (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: **అభి‘రుచి’**: మసాలా వంటలు **‘చికెన్ పన్నీర్ కర్రీ’**, **‘ప్రాన్స్-65’**, కారం కారంగా **‘పెప్పర్‌ఫిష్’**, చెఫ్స్ స్పెషల్ **‘రాజస్థానిమటన్‌కర్రీ’** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **ఎక్స్‌ట్రా జబర్దస్త్** (రిపీట్), 05-30: **ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం** (రిపీట్), 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్).

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతి చినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **ఢీ 10**: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ **డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)**
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ **గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)**
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: **దొరకని దొంగ** (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: **ఏది నిజం?** (నాగభూషణం. జానకి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: **వీడెవడండీ బాబు!** (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: **దెయ్యాలమేడ** (కార్తీక్, అంబిక), **రాత్రి**: 7-00: ఫస్ట్‌షో: **శభాష్ సూరి**(ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: **దొంగ కోళ్ళు** (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – హెల్దీ పౌడర్ విత్ బనానా, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ** – మ్యాంగో సలాడ్, **ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్** - పెసర కట్టు, బెండకాయ వేపుడు, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** - గోవన్ సోరక్ కర్రీ - గోవన్ క్యూసైన్, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – మాక్రోనీ చీజ్ బాల్స్, **మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్** - ఫిష్ కలీయ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ఫ్రైడ్ బట్టర్ చికెన్, **మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వ్యార్స్ స్పెషల్)** – మస్టర్డ్ చికెన్ స్క్వ్యార్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - తోటకూర గారెలు, **మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్** – స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, **సా.5.15: స్నాక్స్** – వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా**, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: **శ్రీ సరస్వతి ఆలయం, అనంత సాగరం, మెదక్ జిల్లా, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 16-08-2017

(TTD) **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 కృష్ణ.. ముకుంద.. మురారి, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 కృష్ణ వందే జగద్గురుమ్ - శ్రీమైలవరపు శ్రీనివాసరావు (రిపీట్) 02-30 రా..రా..కృష్ణయ్య (రిపీట్) 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 శ్రీకృష్ణలీలామృతం - డాక్యుమెంటరీ (రిపీట్) 05-00 గోపాలుడే.. గోవిందుడు (రిపీట్) + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ క్షేత్రదర్శిని, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

(భక్తి TV) **ఉదయం:** 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 మధురాభిషేకం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జన్మాష్టమి వైభవం, 09-00 భజరే నందబాలం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

(Zee తెలుగు) **ఉదయం:** 07-30 గోపురం, 08-00 సినిమా: **తులసి**, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: **లౌక్యం**.

(maa) **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: **దొంగాట**, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: **జ్యోతి లక్ష్మి**, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

(GEMINI) **ఉదయం:** 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **స్నేహమంటే ఇదేరా**, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **ఒక్కడు**, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: **కృష్ణగాడి వీర ప్రేమ గాథ**.

(HBO) **ఉదయం:** 06-00 బిఫోర్ సన్‌సెట్, 07-30 టీవీ స్పెషల్ : ద గాడ్‌ఫాదర్, 07-45 టీవీ స్పెషల్ : బ్లాక్ మాస్, 07-59 ఐరన్ మ్యాన్, 10-06 ఏజెంట్ కోడి బ్యాంక్స్ 2 : డెస్టినేషన్ లండన్, 11-55 అర్గో, **మధ్యాహ్నం:** 01-59 ఎస్కేప్ టు విక్టరి, **సాయంత్రం:** 04-04 గెట్ స్మార్ట్, 06-00 ద అకౌంటెంట్, **రాత్రి:** 08-00 ద డార్క్ నైట్ రైజెస్, 11-07 డీప్ బ్లూ సీ.

బెట్టలో మొక్కజొన్న సంరక్షణ

వర్షాభావ పరిస్థితులు ఏర్పడినందున మొక్కజొన్న ఎండుతోంది. పలు రకాల వ్యాధులు సోకుతున్నాయి. మొక్కజొన్న సంరక్షణకు పాటించాల్సిన మెలకువలను మండల వ్యవసాయ అధికారి మాలతి సూచించారు.

వర్షాభావం వల్ల తేలిక నేలల్లో విత్తిన మొక్కజొన్న చేలలో ఆకులు ముడుచుకుంటున్నాయి. మొక్కలను కాపాడేందుకు.. లీటరు నీటికి 5 గ్రా. మల్టి-‘కె’ గానీ 20 గ్రాముల యూరియా గానీ కలిపి పిచికారి చేసుకోవాలి. దీంతో మొక్కజొన్న బెట్టను కొంతవరకు తట్టుకోగలుగుతుంది. ఈ విధానంతో కొన్ని రోజుల వరకు వర్షాభావ పరిస్థితులను అధిగమించే అవకాశం ఉంది.



ఎండిపోతున్న మొక్కజొన్న

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మొక్కజొన్నను కాండంతొలిచే పురుగు ఆశిస్తుంది. దీంతో పంట నష్టపోయే ప్రమాదం ఉంది. వీటి పిల్లపురుగులు ఆకుల పైనుండే పత్రహరితాన్ని తింటాయి. తర్వాత ముడుచుకుని ఉన్న ఆకు ద్వారా కాండంలోపలికి చేరతాయి. ఈ ఆకులు విచ్చుకున్న తర్వాత పొడవాటి చిల్లులు లేదా చిన్న రంధ్రాలు ఆకులపై ఏర్పడతాయి. ఈ పురుగులు పెద్దవై పెరిగే అంకురాన్ని తినడం వల్ల మొగి ఎండిపోతుంది. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు 3 కిలోల చొప్పున మొక్కల సుడిలో వేయాలి లేదా మోనోక్రోటోఫాస్ ఎకరాకు 320 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పైరుపై పిచికారి చేయాలి. – న్యూస్‌టుడే, శివ్వంపేట

పశుపోషణలో పచ్చిమేతల ప్రాధాన్యం

రోజుకు ఒక పాడి పశువుకు 30-40 కిలోలు, సంవత్సరానికి 11-13 మెట్రిక్ టన్నుల పచ్చిమేత అవసరమవుతుంది. నీటి వసతిగల ఎకరా భూమిలో పండించిన పచ్చిమేత 5-6 పశువుల పోషణకు సరిపోతుంది. పశుగ్రాసాలను సాగు చేయడం వలన సంవత్సరం పొడవునా పచ్చిమేత లభ్యమవడమే కాక దాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

పాల ఉత్పత్తి సామర్థ్యం.. జన్యుపరంగా మేలైన జాతితో పాటు 60 శాతం వరకు మేపుపై ఆధారపడి ఉంటుంది. పోషక విలువలతో కూడిన పశుగ్రాసాన్ని పశువుకు అందిస్తే అధిక పాల దిగుబడులు వస్తాయనిపొందవచ్చునని చెప్పారు.

పచ్చిమేత ప్రాముఖ్యత: పశుగ్రాసాల్లో పశువుకు కావలసిన విటమిన్-ఎ, విటమిన్-ఇ, కాల్షియం, భాస్వరం లాంటి ఖనిజ లవణాలు, కొవ్వు పదార్థాలు, పిండి పదార్థాలు, మాంసకృత్తులు సమృద్ధిగా లభ్యమవుతాయి. పశువులకు మంచి పోషక విలువలు కలిగిన పశుగ్రాసాలను మేపటం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొంది ఆరోగ్యంగా ఉంటూ వ్యాధుల బారిన పడవు. పాల ఉత్పత్తి 20-25 శాతం వరకు పెరుగుతుంది. దీంతో రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయి. పునరుత్పత్తి సామర్థ్యం సక్రమంగా ఉంటుంది. పశువులు సకాలంలో ఎదకు వచ్చి చూలు కడతాయి. ఈతల మధ్య వ్యవధి తగ్గుతుంది. సంవత్సరానికి ఒక లేగదూడ, 10 నెలలు పాలు పొందే అవకాశముంటుంది. ఈనిన పశువులు 90 రోజులలో ఎదకు వచ్చి చూడి కడతాయి. లేగదూడలు రోజుకు 500 గ్రాముల చొప్పున బరువు పెరుగుతాయి. పడ్డలు, పెయ్యలు త్వరగా పెరిగి ఎదకు వచ్చి చూలు కడతాయి. పశువులు ఆరోగ్యంగా, బలిష్టంగా ఉండి చక్కటి పని సామర్థ్యం కలిగి ఉంటాయి.

పచ్చిమేత రకాలు

ధాన్యపు జాతి: జొన్న, సజ్జ, మొక్కజొన్న, హైబ్రిడ్ నేపియర్, పారాగడ్డి, ఏపీబీయన్-1, ఏపీబీయన్-2, కో-3, కో-4.

కాయజాతి: పిల్లిపెసర, జనుము, అలసంద, లూసర్న్, బర్సీమ్, హెడ్జ్‌లూసర్న్, సిరాట్రో, స్టైలోలు ప్రధానమైనవి.

పశుగ్రాసంగా ఉపయోగపడే చెట్లు: సుబాబుల్, ఆవిశ, దిరిసెన, రావి, మర్రి, నల్లతుమ్మ మొదలైనవి. ఈ చెట్ల ఆకులు పశువులకు పుష్టికరమైన ఆహారం సమకూరుస్తాయి. పచ్చిమేత కొరతగా ఉన్నప్పుడు ఆకులను ఎండుమేతలో కలిపి పెడితే పాల దిగుబడి తగ్గదు.

నిల్వ చేసుకోవడం: పచ్చిమేతను ఎండపెట్టి కుప్ప వేసుకొని నిల్వ చేసుకోవచ్చు. పాతర వేసి మాగుడు గడ్డిగా నిల్వ చేసుకోవచ్చు.

పచ్చిమేతల సాగు: పశుగ్రాసాల్ని వర్షాకాలంలో అనువైన సమయంలో పెద్దఎత్తున సాగు చేసి ‘హే’రూపంలో గాని, సైలేజి రూపంలో గాని నిల్వ చేసుకుని పశుగ్రాసం కొరత సమయంలో వాడుకునే వీలుంటుంది.

పచ్చిమేత వాడే విధానం: పచ్చిమేతను చాఫ్‌కట్టర్‌తో గాని కొడవలితో గాని 1 అంగుళం సైజు ముక్కలుగా కత్తిరించి మేపాలి. ముక్కలు చేసిన పశుగ్రాసాన్ని పశువులు ఇష్టంగా, పూర్తిగా తింటాయి. వృథా కాదు. పచ్చిమేతలో భాగంగా ధాన్యపుజాతి గ్రాసాల్ని కలిపి మేపితే పాల దిగుబడులు పెరుగుతాయి.

జాగ్రత్తలు: విత్తిన 15 రోజుల్లోపు జొన్నజాతి పశుగ్రాసాలను, వాడిపోయిన, పూర్తిగా ఎదగని లేత గడ్డిని పశువులకు మేపకూడదు. ఈ గ్రాసాన్ని తిన్న పశువులు నోటి, ముక్కు నుండి స్రావాలతో, అపస్మారక స్థితిలోకి పోయి చనిపోతాయి.



తరగతి గదిలో రావి ఆకులపై అక్షర మాల



కథనాలను పరిశీలిస్తున్న చిన్నారి

రావి ఆకులపై అక్షరమాల

ఇబ్రహీంపూర్ విద్యార్థుల వినూత్న ప్రయత్నం ● ఈనాడు, హాయ్ బుజ్జీ కథనాల పేజీల సేకరణ

న్యూస్‌టుడే, సిద్దిపేట రూరల్

మనసుంటే మార్గం ఉంటుందని నానుడి. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ప్రతి విషయమూ కొత్తదే.. అన్ని విషయాలు వారి జీవితాలకు అవసరమే.. ఆసక్తి ఉన్న అంశాలను సులువుగా ఆకలింపు చేసుకోవాలని భావిస్తే సులువే అని సిద్దిపేట మండలంలోని ఇబ్రహీంపూర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు నిరూపిస్తున్నారు. వివిధ అంశాలను సులువుగా నేర్చుకోవాలనే ప్రయత్నంలో విజయవంతం అయ్యారు. ఇతర ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వారేం నేర్చుకున్నారు... కొత్తగా ఏం చెబుతున్నారనే అంశంపై న్యూస్‌టుడే కథనం.



కథనాలను సేకరిస్తున్న విద్యార్థులు

నూతన ఆవిష్కరణలు కొత్తగా చెప్పాలని..

వన్యప్రాణులు.. సామాజిక అంశాలు.. యువత చైతన్యం.. ఆచార వ్యవహారాలు.. ప్రపంచాన్ని మార్చిన ఆవిష్కరణలు.. ఎందరో మహానుభావులు సాధించిన విజయాలు, నీతి కథలు... నూతన ఆవిష్కరణాలు.. ఇలా చెపుతూ పోతే ఎన్నో అంశాలు ప్రతి విద్యార్థి నిరంతరం తెలుసుకోవాల్సిందే. అందుకు కొత్త పుస్తకాల్లో వెతకడం, వాటిని గుర్తుంచుకోవడం.. కొంత కష్టమే.. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు మరీ కష్టం... అలాంటి అంశాలకు సంబంధించిన సమాచారన్నంతా సేకరించి వాటిని పాఠశాల గోడలపై అతికిస్తూ ప్రత్యేకత చాటుతున్నారు ఇబ్రహీంపూర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు. సేకరించిన ప్రతి అంశాన్ని ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ఖాళీ సమయాల్లో వాటిని చదవడం, చర్చించడం, ఉపాధ్యాయులను కలిసి సందేహాలను నివృతి చేసుకోవడం వారికి నిత్యకృత్యంగా మారింది. రెండేళ్లుగా దీన్ని కొనసాగిస్తున్నారు. సాధారణంగా దినపత్రికలను సమకాలీన అంశాలు, రాజకీయాలు, సినిమాలు, తదితర అంశాలు తెలుసుకోవడానికి చదువుతుంటాం. సిద్దిపేట మండలం ఇబ్రహీంపూర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు 104 మంది కలిసి ప్రతి రోజూ వారి మేధాశక్తిని పెంచుకోడానికి, కొత్త విషయాలు ఆకలింపు చేసుకోడానికి నిత్యం పత్రికలను వినియోగించుకుంటున్నారు. ప్రతి రోజూ 'ఈనాడు' ప్రధాన, జిల్లా సంచికల్లో ప్రచురితమవుతున్న కథనాలు, హాయ్ బుజ్జీ పేజీల్లో వస్తున్న అంశాలను సేకరించి ఓ సంపుటి తయారు చేశారు. వన్యప్రాణులు, నీతి కథలు, సామాజిక అంశాలు, మహానుభావుల అనుభవాలు, యువత చైతన్యం, ప్రధాన సంచికలో ప్రచురితమైన అంత్యరామి కథనాలను మరో సంపుటిగా తయారు చేశారు. అలా తయారు చేసిన వాటిని భద్రపరుస్తున్నారు.

రావి ఆకులతో అక్షర మాల... పాఠశాల విద్యార్థులు సమూహాలుగా మారి కొత్తగా పాఠశాలలో ప్రవేశం పొందే చిన్నారుల కోసం రావి ఆకులపై అక్షరమాలను రూపొందిస్తున్నారు. రావి సేకరించి వాటి పై పొరను తొలగించి కొన్ని రోజులు ఎండబెట్టి వాటిపై తెలుగు అక్షరాలను రాసి తరగతి గదిలో వేలాడదీస్తున్నారు. చిన్నారులు నిరంతరం వాటిని అధ్యయనం చేసేలా చేస్తున్నారు. వాటితో పాటు అంకెలు, సంఖ్యలు, వ్యత్యాసాలను సైతం రావి ఆకులపై రాసి వాటిని గదిలో వేలాడదీశారు.

పచ్చదనం.. పరిశుభ్రత

పాఠశాల విద్యార్థులు వివిధ రకాల మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యత తీసుకొని ఆవరణను పచ్చదనంతో నింపేశారు. ప్రతి రోజూ బాధ్యతగా మొక్కలకు నీరు పోయడం, మొక్కల మధ్య కలుపు తీయడం అలవాటుగా మార్చుకున్నారు. దీంతో ఏడాది వ్యవధిలో నాటిన మొక్కలు ఏపుగా పెరిగాయి. పాఠశాలలో ఆవరణను శుభ్రంగా ఉంచేందుకు చెత్త సేకరణ పెట్టెను ఏర్పాటు చేశారు. తరగతి గదుల్లో ఉత్పన్నమయ్యే చెత్తను అందులో వేస్తూ ఆవరణను శుభ్రంగా ఉంచుతున్నారు. విద్యార్థుల సమష్టితత్వంతో పాఠశాల ఆవరణ పచ్చదనం, పరిశుభ్రతతో ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తుంది.



గుండంలో స్నానం చేస్తున్న భక్తులు

సంజీవరాయని కొండపై

భక్తుల సందడి

అక్కన్నపేట (హుస్నాబాద్ గ్రామీణం): అక్కన్నపేట మండలం గోవర్ధనగిరిలోని సంజీవరాయనికొండపై మంగళవారం భక్తుల సందడి నెలకొంది. ప్రతి ఏటా శ్రావణ మాసంలో మంగళ, శనివారాల్లో గుట్టపై ఉన్న ఆంజనేయ స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీ. ఈ సాంప్రదాయం ప్రకారం గ్రామంతో పాటు వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామికి పూజలు నిర్వహించారు. కొండపై సహజసిద్ధంగా ఏర్పడిన గుండంలో స్నానం చేశారు. కొండపై నుంచి కన్పించే పచ్చటి ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించారు.



పూజలు చేస్తున్న భక్తులు

భూ రికార్డుల సమూల మార్పు

జగదేవపూర్, న్యూస్‌టుడే: భూముల రికార్డులను సమూలంగా మార్చి రైతులకు ప్రయోజనం కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టరు వెంకటరామరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం మండల పరిధి దౌలాపూర్ గ్రామాన్ని సందర్శించిన ఆయన గ్రామంలో జరుగుతున్న భూముల పునః సర్వే తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో గ్రామ సభలో మాట్లాడారు. 1934 నుంచి 36 సంవత్సరం వరకు భూములను సర్వే చేశారని అప్పట్లో సరిగా జరగని కారణంగా రికార్డులు తప్పుల తడకగా మారాయని, వీటిని సవరించడం కోసం తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. సర్వే చేసి కొత్త నెంబర్లు కేటాయించడంతో పాటు శివారు గ్రామాల మధ్య భూముల సరిహద్దు వివాదాలు నివారిస్తామన్నారు. భూముల రికార్డులు పూర్తిస్థాయిలో సవరించి రైతుల ఇంటి వద్దకే భూపత్రాలు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ముత్యంరెడ్డి, సర్పంచి రమ్య, తహసీల్దారు నాగమణి, పాశల్ టెక్నాలజీ సంస్థ ఎండీ అంబటి రాము తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వే తీరు, డిజిటల్ పరికరాలను కలెక్టరు పరిశీలించారు. గ్రామంలో గ్రంథాలయ ఏర్పాటు కోసం రూ.25 వేలు మంజూరు చేశారు.

ప్రభుత్వం నియంతృత్వ ధోరణి వీడాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

గజ్వేల్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణి వీడాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం గజ్వేల్‌లోని ప్రభుత్వ అతిథిగృహంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాలన మూడు దౌర్జన్యాలు, ఆరు నిర్బంధాలుగా సాగుతోందన్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించాలని కోరే ప్రజాసంఘాలు, ఉద్యమకారులను నిరంకుశంగా ఉక్కుపాదంతో అణిచి వేస్తున్నారన్నారు. భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతున్న ఐకాస ఛైర్మన్ కోదండరాంను అడుగడుగునా అడ్డుకుని అరెస్టు చేస్తూ ప్రభుత్వం తన నైజాన్ని చాటుకుంటోందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడినవారి పరిస్థితే ఇలా ఉంటే ఇక సామాన్యుల పరిస్థితి చెప్పనక్కర్లేదన్నారు. మల్లన్నసాగర్ నిర్వాసితులకు కమ్యూనిస్టు భూతం పట్టుకుందని ముఖ్యమంత్రి చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తే నేరమా అని ప్రశ్నించారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్వాసితులకు ఎకరాకు రూ.6 లక్షలు, కొండపోచమ్మ ప్రాజెక్టు భూనిర్వాసితులకు రూ.12 లక్షలు ఇవ్వటం ఏమిటన్నారు. కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలు గజ్వేల్ నియోజకవర్గంలోనే అమలుకు నోచుకోవటం లేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి, రెండు పడక గదుల ఇళ్లు సమకూరలేదన్నారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, బెదిరింపులకు దిగినా ప్రజల హక్కులను కాపాడేందుకు కమ్యూనిస్టులుగా పోరాట బాటను వీడమన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బి.వెంకట్, జిల్లా కార్యదర్శి జయరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, గోపాలస్వామి, నాయకులు ఎల్లయ్య, రాజు, అరవింద్, ఎనగుర్తి యాదగిరి తదితరులున్నారు.

అసత్య ప్రచారం మానుకోవాలి

రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఛైర్మన్ భూంరెడ్డి

గజ్వేల్, న్యూస్‌టుడే: కమ్యూనిస్టు నేత వీరభద్రం ప్రభుత్వంపై అసత్య ప్రచారాన్ని మానుకోవాలని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఛైర్మన్ మడుపు భూంరెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్‌లోని ప్రభుత్వ అతిథిగృహంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై దేశవ్యాప్తంగా ప్రశంసలు వస్తుంటే అవి కమ్యూనిస్టు నేతలకు కనిపించకపోవటం బాధాకరమన్నారు. ఖమ్మం జిల్లా వైరా, పులిచింతల ప్రాజెక్టు భూ నిర్వాసితులకు ఇంకా న్యాయం జరగలేదని, అక్కడ బాధితుల పక్షాన జిల్లా నేతగా పోరాటం చేయకుండా ఇక్కడకు వచ్చి మాట్లాడడం తగదన్నారు. గత ప్రభుత్వాల హయాంలో దేవాదుల ప్రాజెక్టుకు సేకరించిన భూమికి అప్పట్లో ఎకరాకు రూ.80 వేలు ఇస్తే ఇప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు కష్టాలు తెలిసిన వ్యక్తిగా ఎకరాకు రూ. 6 లక్షల నుంచి రూ. 12 లక్షల పరిహారం ఇస్తున్నారన్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టుకు అవసరమవుతోన్న 17 వేల ఎకరాల్లో ఇంకా 600 ఎకరాల సేకరణ మాత్రమే మిగిలి ఉందన్నారు. దళితులకు మూడెకరాల భూమి పథకం నిర్విరామంగా కొనసాగుతోందన్నారు. కొన్నిచోట్ల భూములు దొరక్కపోవటం వల్ల కొంత ఆలస్యమవుతోందని తెలిపారు. జీపీఎస్పీ ఛైర్మన్ గాడిపల్లి భాస్కర్, నాచగిరి ఛైర్మన్ కొట్టాల యాదగిరి, తెరాసవి జిల్లా మాజీ అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్, తెరాస సీనియర్ నాయకులు కొన్నెరాజిరెడ్డి, నారాయణరెడ్డి, టీఎంయూ అధ్యక్షుడు నర్సింగరావు, తెరాస మండల అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి తదితరులున్నారు.